TGTEL/25/A0827

# ప్రజా దివాన్

తెలుగు దినపత్రిక

prajadivvs57@gmail.com

విలేఖరులు కావలెను

అసలైన అక్షర జ్ఞానాన్ని తెలియజేస్తూ... విలువలతో కూడిన జీవన శైలిలో ప్రేరణ కలిగించే విషయాలపై అవగాహన కలిగిస్తూ... ప్రజల సాధకబాధకాల్లో మమేకమై పరిష్కార మార్గాలపై ప్రేరణ కలిగించాలి అనుకుంటున్నారా..? బాధ్యతయుతమైన జర్నలిజంలో రాణించాలనుకుంటున్నారా...? అయితే రండి... అక్షరాన్ని అనుకున్న విధంగా రాద్దాం..

సెల్ : 9000281049

నియోజకవర్గ ఇంచార్జ్‌లు, జిల్లా స్టాఫర్‌లు మండల రిపోర్టర్‌లు కావలెను...

సంపుటి : 3 సంచిక : 241 | సోమవారం 24-08-2026 | ఎడిటర్: ఎస్ ఎన్ మౌనిక | పేజీలు : 8 వెల 3/-

## ఒకే కుటుంబంలో ముగ్గురు మృతి..

**ఒకరోజు ముందే యూట్యూబ్‌లో వీడియో పెట్టిన తల్లి**

- ఒకే కుటుంబంలో ముగ్గురు మృతి
- ఐఫోన్ వివాదమే విషాదానికి కారణం
- ఘటనకు ఒకరోజు ముందు తల్లి వీడియో



2లో

## ప్రపంచంలో రక్తపుటేరుల వాసన పసిగట్టే 'డాల్ఫిన్'..!



ఓ గని ప్రపంచ వ్యాప్తంగా యుద్ధ విశ్లేషకులు, వ్యూహకర్తలను ఆందోళనకు గురి చేస్తోంది. ఎందుకంటే.. అది తెరుచుకొని.. తవ్వకాలు మొదలుపెడితే ప్రపంచంలో ఏదో ఒక చోట భారీ యుద్ధం తప్పదు. ప్రపంచంలో అత్యంత వినాశకర యుద్ధాల వేళ ఈ గని తెరుచుకొంది. పేజి 2లో ▶

## అందుకే.. ఖలిస్థానీ ఉగ్రవాది నిజ్జర్‌ను చంపేశాం: గోల్డీబ్రార్



2లో

## ఏపీ లిక్కర్ రవాణా కేసు..

**మాజీ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు అరెస్టు**



వైద్యపరీక్షల నిమిత్తం కారుమూరిని ఆస్పత్రికి తరలిస్తున్న ఈడీ అధికారులు

హైదరాబాద్: వైకాపా ప్రభుత్వ హయాంలో జరిగిన మద్యం రవాణా కుంభకోణం కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో నిందితుడిగా ఉన్న మాజీ మంత్రి, వైకాపా నేత కారుమూరి నాగేశ్వరరావు అరెస్టు అయ్యారు. ఈడీ అధికారులు ఆయనను అరెస్టు చేశారు. పేజి 2లో ▶

## కొన్ని గంటల్లో హైదరాబాద్‌కు వస్తున్నా..

### అన్ని అంశాలపై మాట్లాడతా: సీఎం రేవంత్



రాజకీయ కోణంలోనే తన అమెరికా పర్యటనకు కేంద్ర ప్రభుత్వం అనుమతి ఇవ్వలేదని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. అనుమతి నిరాకరణ నేపథ్యంలో అమెరికాలోని బోస్టన్‌కు వెళ్లలేకపోతున్నట్లు చెప్పారు. ఈ మేరకు 'ఎక్స్'లో రేవంత్ పోస్ట్ పెట్టారు."రాజకీయ కారణాల రీత్యా నా అమెరికా పర్యటనకు విదేశీ వ్యవహారాల శాఖ అనుమతి నిరాకరించింది. ఈ నేపథ్యంలో అమెరికాలోని బోస్టన్‌కు వెళ్లలేకపోతున్నా. విదేశీ పర్యటన అంశంలో నాకు మద్దతుగా నిలిచిన ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకు కృతజ్ఞతలు. పేజి 2లో ▶

- రేవంత్ అమెరికా పర్యటనకు అనుమతి నిరాకరణ
- రాజకీయ కారణాలతోనే అనుమతి ఇవ్వలేదన్న సీఎం
- బోస్టన్ పర్యటన రద్దు
- విదేశీ వ్యవహారాల శాఖ అనుమతి నిరాకరణ
- ఖర్గేకు రేవంత్ కృతజ్ఞతలు
- లండన్ పర్యటన విజయవంతం
- మరికొన్ని గంటల్లో హైదరాబాద్‌కు రాక
- హైదరాబాద్‌కు వచ్చాక పూర్తి వివరాలు వెల్లడిస్తానన్న సీఎం

## భోగాపురం విమానాశ్రయం నుంచి చంద్రబాబు తొలి ప్రయాణం

అమరావతి: ఇటీవల ప్రారంభమైన భోగాపురంలోని అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి సీఎం చంద్రబాబు తొలిసారి ప్రయాణించారు. విశాఖలో బ్రిక్స్ సదస్సు పూర్తి చేసుకొన్న అనంతరం భోగాపురం వెళ్లారు. అక్కడి నుంచి ప్రత్యేక విమానంలో ఉన్నతాధికారులతో కలిసి గన్నవరం చేరుకున్నారు. అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి విమాన సర్వీసులు అధికారికంగా ప్రారంభమయ్యాక అక్కడి నుంచి తొలిసారి చంద్రబాబు ప్రయాణించారు.





## ప్రహరీ గోడ కూలి విద్యార్థి మృతి..

### మరో విద్యార్థికి గాయాలు

కళ్యాణదుర్గం గ్రామీణం: అనంతరంపురం జిల్లా శెట్టూరు మండలంలో విషాదం చోటుచేసుకుంది. ఎస్సీ బాలుర వసతి గృహం పక్కనే ఉన్న ఓ ప్రైవేట్ కళాశాల ప్రహరీ గోడ కూలి విద్యార్థి హర్షవర్ధన్ (12) మృతి చెందాడు. ఆదివారం విద్యార్థులు హర్షవర్ధన్, అక్షయ్ కాలకృత్యాలు తీర్చుకొని వస్తుండగా.. ఈదురుగాలులకు ప్రహరీ గోడ కూలి వీరిపై పడింది. తీవ్రంగా గాయపడిన ఇద్దరిని కళ్యాణదుర్గం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే హర్షవర్ధన్ మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. అక్షయ్ కుడి కాలు విరగడంతో చికిత్స అందిస్తున్నారు. ఈ ఘటనపై శెట్టూరు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



## వింత ఘటన.. వర్షాలు పడటం లేదంటూ మృతదేహాన్ని వెలికితీసి..

నాగర్ కర్నూల్ జిల్లాలో వింత ఘటన వెలుగుచూసింది. వర్షాలు పడటంలేదంటూ పూడ్చిపెట్టిన మృతదేహాన్ని వెలికి తీసి పెట్రోల్ పోసి దహనం చేశారు. పదర మండలం కోడోనిపల్లిలో ఈ ఘటన జరిగింది. గ్రామానికి చెందిన ఓ వ్యక్తి మూడు నెలల క్రితం మృతిచెందారు. మృతదేహాన్ని కుటుంబసభ్యులు ఖననం చేశారు. గ్రామంలో వర్షాలు పడటం లేదనే మూఢ నమ్మకంతో ఆయన మృతదేహాన్ని జేసీబీ సాయంతో గ్రామస్థులు వెలికి తీశారు. అనంతరం కట్టెలు పేర్చి పెట్రోల్ పోసి దహనం చేశారు.

## పార్టీ లైన్ దాటి మాట్లాడితే కఠిన చర్యలు: మహేశ్‌కుమార్ గౌడ్



- టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ హెచ్చరిక
- సమస్యలు పార్టీలోనే చెప్పుకోవాలని సూచన
- బహిరంగ విమర్శలు చేయొద్దని హితవు
- కొండా సురేఖపై చర్యలు ఉండొచ్చని వెల్లడి
- ఏఐసీసీ క్రమశిక్షణ కమిటీ పరిశీలన
- పార్టీలో మాట్లాడే స్వేచ్ఛ ఉందన్న మహేశ్‌గౌడ్
- లైన్ దాటితే చర్యలు తప్పవని స్పష్టం
- ముందు పార్టీ.. తర్వాతే వ్యక్తులు: వాకిటి
- పార్టీకి నష్టం చేసే వ్యాఖ్యలు వద్దని సూచన

2లో

## 24 నుంచి 26 వరకు వెంకయ్య నాయుడు పర్యటన

- నెల్లూరు జిల్లాలో మూడు రోజుల పర్యటన
- 24న స్వర్ణభారత్ ట్రస్ట్‌కు రాక
- చౌటపాలెం కళ్యాణోత్సవంలో పాల్గొననున్న వెంకయ్య
- 25న వై.ఆర్. జూనియర్ కళాశాల స్వర్ణోత్సవాలు
- 26న గూడూరు రైల్వే స్టేషన్‌కు చేరిక
- అక్కడి నుంచి పెరంబూరుకు ప్రయాణం

2లో



## ఆటో కార్మికులు సమ్మెను వెనక్కి తీసుకోవాలి: మంత్రి పొన్నం

**తెలంగాణలో ఆటోల సమ్మెకు పిలుపు**

- సమ్మె విరమించాలని మంత్రి పొన్నం విజ్ఞప్తి
- ఆటో కార్మికుల కోసం సంక్షేమ బోర్డు
- ఛార్జీల పెంపుపై ప్రత్యేక కమిటీ
- కార్మికులు, రవాణా అధికారులతో చర్చ
- పాత ఆటోల స్క్రాపింగ్‌కు సహకారం
- ఎలక్ట్రిక్ ఆటోలను ప్రోత్సహిస్తాం
- డీజిల్, పెట్రోల్ ఆటోలకు కొత్త రెట్రోఫిట్ పథకం
- గ్రామీణ ఆటో కార్మికుల సమస్యలపై దృష్టి



కోహెడ: అర్ధరాత్రి నుంచి తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఆటోల సమ్మెకు కార్మిక సంఘం నేతలు పిలుపునిచ్చారు. ఈ ఆటోల సమ్మె నిర్ణయంపై మంత్రి పొన్నం ప్రభాకర్ స్పందించారు. పేజి 2లో ▶

## శంషాబాద్‌లో మద్యం మత్తులో హల్‌చల్..

**ప్రయాణికుడిని వదిలేసి వెళ్లిన విమానం**



2లో

## ఆడుకునేందుకు స్నేహితుల ఇంటికి వెళ్లి.. లిఫ్ట్‌లో చిక్కుకుని బాలిక మృతి

సత్తెనపల్లి: పల్నాడు జిల్లా సత్తెనపల్లిలో విషాదం చోటుచేసుకుంది. పట్టణంలోని కొత్తపేటలో లిఫ్ట్‌లో ఇరుక్కుని రేవతి (12) అనే బాలిక మృతిచెందింది. ఆడుకునేందుకు స్నేహితుల ఇంటికి వెళ్లగా ఈ ఘటన చోటుచేసుకుంది. పేజి 2లో ▶



# సంపాదకీయం

## రేవంత్ తేల్చుకోవాలి!

క్షేత్ర స్థాయిలో కదన కుతూహలంతో ముందుకు దూకుతున్న భారత రాష్ట్ర సమితిని ఎదుర్కోవడం ఎలా? అని ఆలోచించకుండా అంతర్గత కుమ్ములాటలకు పాల్పడుతున్న కాంగ్రెస్ పార్టీపై ప్రజల్లో ఏవగింపు ఏర్పడితే అందుకు ఎవరిది బాధ్యత? ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి, మంత్రి కొండా సురేఖ కుమార్తె సుస్మితా పటేల్.. ఇలా ఒకరి తర్వాత ఒకరు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై విమర్శలు ఎక్కుపెట్టడం యాదృచ్ఛికమని భావించలేని పరిస్థితి!

కాంగ్రెస్‌లో ఎంత మంది సీనియర్లు ఉన్నప్పటికీ తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురాలేక పోయారు. కేసీఆర్‌కు తానే ప్రత్యామ్నాయం అన్న నమ్మకాన్ని ప్రజల్లో కల్పించడంలో రేవంత్ రెడ్డి సక్సెస్ అవడంతో ఆయన నాయకత్వంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది.

రేవంత్ రెడ్డిని కాదనుకుంటే తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ మనుగడ ప్రశ్నార్థకం అవుతుందని తెలిసి కూడా అధిష్ఠానం ఆయనకు స్వేచ్ఛను ఇవ్వకుండా సీఎంపై ఫిర్యాదు చేస్తున్న వాళ్లను ప్రోత్సహించింది. రేవంత్ రెడ్డి కూడా కాంగ్రెస్ సంస్కృతికి తగ్గట్టుగా తనను తాను మలచుకొనే ప్రయత్నం చేయలేదు. ఒక నాయకుడిగా అవసరమైన పరిణతిని ప్రదర్శించలేదు.

బీఆర్ఎస్, వైసీపీ ఏకమై రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా కుట్ర చేస్తున్నాయని ముఖ్యమంత్రి వర్గీయులు భావిస్తున్నారు. తెలంగాణలో కేసీఆర్ మళ్లీ అధికారంలోకి రావాలంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బలహీనపడాలి. కాంగ్రెస్ పార్టీ బలహీనపడటం కంటే రేవంత్ రెడ్డి బలహీనపడటమే బీఆర్ఎస్‌కు ముఖ్యం. ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి విఫలమైతే తమ పార్టీకి తిరుగు ఉండదని బీఆర్ఎస్ ముఖ్యులు అభిప్రాయపడుతున్నారు. ఈ కారణంగానే కేసీఆర్, జగన్ రెడ్డికి చెందిన సొంత పత్రికలు కూడా రేవంత్ రెడ్డినే టార్గెట్ చేస్తున్నాయి.

ఈ పరిస్థితికి అడ్డుకట్ట వేయవలసిన బాధ్యత సీఎం రేవంత్ రెడ్డిపైనే కాదు కాంగ్రెస్ అధిష్ఠానంపై కూడా ఉంది. పార్టీలో క్రమశిక్షణ నెలకొనడానికి కాంగ్రెస్ అధిష్ఠానం దృఢ నిశ్చయంతో వ్యవహరించాలి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై నమ్మకం లేకపోతే ఆ విషయం చెప్పి, ఆయనను తప్పించి మరొకరిని ముఖ్యమంత్రిని చేయాలి. అలా కాదనుకుంటే రేవంత్ రెడ్డికి తగిన స్వేచ్ఛ ఇవ్వాలి. సీఎంకు అండగా నిలబడాలి.

అంతేగానీ సాచివేత ధోరణిని ప్రదర్శించడం వల్ల పరిస్థితి చేయి దాటిపోతుంది. ప్రజల్లో ఇప్పటికే ప్రభుత్వ వ్యతిరేకత విస్తరిస్తోంది. ఈ పరిస్థితుల్లో కాంగ్రెస్‌లో అంతర్గత పోరు ముదిరితే పార్టీ మళ్లీ అధికారంలోకి రాదన్న భావన మరింత బలపడుతుంది.

రేవంత్ కూడా ఈ పరిస్థితిని అధిగమించడానికి తనను తాను సంస్కరించుకోవాలి. ఆయన వెంటనే ఆత్మపరిశీలన చేసుకోవాలి. తనవైపు తప్పులు జరిగి ఉంటే వాటిని సరిదిద్దుకోవాలి. ప్రభుత్వ వ్యవహారాల్లో సీఎం సోదరుల జోక్యం ఎక్కువగా ఉంటోందన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. ఇందులో నిజం ఉంటే తన సోదరులను కట్టడి చేయడానికి రేవంత్ చర్యలు తీసుకోవాలి. ప్రభుత్వ వ్యవహారాల్లో తన సోదరుల జోక్యానికి అడ్డుకట్ట వేయగలిగితే రాజకీయ ప్రత్యర్థులే కాదు- పార్టీలోని అంతర్గత శత్రువులకూ విమర్శలు చేయడానికి అవకాశం ఉండదని సీఎం గుర్తించాలి.

నిజానికి రాష్ట్ర కాంగ్రెస్‌లో ఆయనకు ప్రత్యామ్నాయ నాయకుడు లేరు. ముఖ్యమంత్రి కావాలని చాలా మందికి కోరిక ఉండవచ్చు గానీ రేవంత్‌కు ప్రత్యామ్నాయం అని చెప్పుకోదగిన నాయకులు కాంగ్రెస్‌లో ఉన్నారా? అంటే చెప్పడం కష్టమే. పార్టీపైనా, ప్రభుత్వంపైనా పట్టు పెంచుకోవడానికి ఆయన కఠినంగా వ్యవహరించాలి. తప్పించుకు తిరుగువాడు ధన్యుడు సుమతీ అన్న సుమతీ శతకం రాజకీయాలలో కుదరదు. సమస్యల నుంచి దూరంగా పారిపోకూడదు.

సీఎం అంటే మంత్రులు, ఎమ్మెల్యేలలో గౌరవం లేదా భయం ఉండాలి. ఈ రెండింటిలో ఏదో ఒకటి లేనప్పుడు ఆ పదవిలో కొనసాగినా ఒకటే, కొనసాగకపోయినా ఒకటే. ఈ వాస్తవాన్ని గుర్తించి దృఢచిత్తంతో వ్యవహరించి బలమైన నాయకుడిగా ఎదగడమా? లేదా? అన్నది రేవంత్ అనుసరించబోయే వైఖరిని బట్టి ఉంటుంది.

తెలంగాణ కాంగ్రెస్‌లో ఈ లొల్లి ఏంది? ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసినప్పటికీ అధికారంలోకి రావడానికి తొమ్మిదిన్నరేళ్లు వేచి చూసిన కాంగ్రెస్ పార్టీలో పాత సంస్కృతి పోలేదా? లేక తెరవెనుక ఏమైనా జరుగుతోందా? ముఖ్యమంత్రిగా దాదాపు మూడేళ్లు పూర్తిచేసుకోబోతున్న రేవంత్‌రెడ్డి బలమైన నాయకుడిగా ఎదగలేదా? కాంగ్రెస్ పార్టీలో తాజాగా చోటుచేసుకుంటున్న పరిణామాలు ఆ పార్టీ సంస్కృతిలో భాగమేనా? లేక ముఖ్యమంత్రి వర్గీయులు ఆరోపిస్తున్నట్టుగా వీటి వెనుక కుట్ర ఏమైనా ఉందా? పార్టీ గడ్డు పరిస్థితుల్లో ఉన్నప్పుడు నాయకత్వ బాధ్యతలు చేపట్టి పార్టీని అధికారంలోకి తీసుకురావడంలో ప్రధాన పాత్ర పోషించిన రేవంత్‌రెడ్డి నాయకత్వాన్ని ఇప్పటికీ కొంత మంది కాంగ్రెస్ నేతలు అంగీకరించలేకపోవడానికి కారణం ఏమిటి? ఈ పరిస్థితికి కాంగ్రెస్ అధిష్ఠానం బాధ్యత ఎంత? ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బాధ్యత ఎంత? క్షేత్ర స్థాయిలో కదన కుతూహలంతో ముందుకు దూకుతున్న భారత రాష్ట్ర సమితిని ఎదుర్కోవడం ఎలా? అని ఆలోచించకుండా అంతర్గత కుమ్ములాటలకు పాల్పడుతున్న కాంగ్రెస్ పార్టీపై ప్రజల్లో ఏవగింపు ఏర్పడితే అందుకు ఎవరిది బాధ్యత? ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి, మంత్రి కొండా సురేఖ కుమార్తె సుస్మితా పటేల్.. ఇలా ఒకరి తర్వాత ఒకరు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై విమర్శలు ఎక్కుపెట్టడం యాదృచ్ఛికమని భావించలేని పరిస్థితి! తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీకి ఈ దుస్థితి ఏమిటి? రాయలసీమకు చెందిన రాజశేఖరరెడ్డి నాయకత్వంలో కిక్కురుమనకుండా పనిచేసిన తెలంగాణ కాంగ్రెస్ నాయకులు ఇప్పుడు తమ ప్రాంతానికే చెందిన రేవంత్‌రెడ్డి నాయకత్వాన్ని ఎందుకు ఆమోదించలేకపోతున్నారు? ఈ క్రమంలో ఆత్మపరిశీలన చేసుకోవలసింది రేవంత్‌రెడ్డా? లేక కాంగ్రెస్ అధిష్ఠానమా? అన్నది ఇప్పుడు చూద్దాం. 2023లో ఎన్నికలు జరిగే వరకు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని రాజకీయ పరిశీలకులకు గానీ, కాంగ్రెస్ నాయకులకు గానీ నమ్మకం లేదు. అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్‌ను దీటుగా ఎదుర్కొనే సత్తా రేవంత్‌రెడ్డికి మాత్రమే ఉందన్న నమ్మకంతో కాంగ్రెస్ అధిష్ఠానం ఆయనకు పీసీసీ అధ్యక్ష బాధ్యతలు అప్పగించింది. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ ఆయనపై ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. అదే సమయంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్ష బాధ్యతల నుంచి బండి సంజయ్‌ను తొలగించింది. ఈ పరిణామం రేవంత్‌రెడ్డికి కలిసొచ్చింది. కేసీఆర్ పోకడల పట్ల విముఖంగా ఉన్న ప్రజలు ప్రత్యామ్నాయ నాయకుడిగా రేవంత్‌రెడ్డిని ఎంచుకున్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చేనా? సచ్చేనా? అన్న అనుమానంతో ఆ పార్టీలో బడా నాయకులుగా చలామణి అవుతున్న కొందరు అప్పటికే భారత రాష్ట్ర సమితిలో చేరిపోవడానికి రంగం సిద్ధం చేసుకున్నారు. అయితే అందివచ్చిన అవకాశాన్ని వదులుకోకూడదన్న పట్టుదలతో పీసీసీ అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన రేవంత్‌రెడ్డి అప్పులు చేసి మరీ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులకు ఆర్థిక సాయం చేశారు.

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఉండకపోతే రేవంత్‌రెడ్డి పరిస్థితి ఏమిటి? అని అప్పట్లో ఆయన అనుచరులు ఆందోళన చెందారు కూడా! ఈ నేపథ్యంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. ముఖ్యమంత్రి పదవి కోసం కొందరు ప్రయత్నించినప్పటికీ రాహుల్‌గాంధీ ఆశీస్సులతో రేవంత్‌రెడ్డి పెద్దగా ఆటంకాలు లేకుండానే ముఖ్యమంత్రి అయ్యారు. అయితే కాంగ్రెస్ పార్టీకి సంబంధించినంత వరకు జూనియర్ అయిన రేవంత్‌రెడ్డి నాయకత్వంలో పనిచేయడానికి ఇప్పటికీ కొందరు సీనియర్లు మొరాయిస్తూనే ఉన్నారు. సీనియారిటీ ముఖ్యమా? సమర్థత ముఖ్యమా? అంటే ఎవరైనా సమర్థతకే ఓటు వేస్తారు. కాంగ్రెస్‌లో ఎంత మంది సీనియర్లు ఉన్నప్పటికీ తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురాలేకపోయారు. కేసీఆర్‌కు తానే ప్రత్యామ్నాయం అన్న నమ్మకాన్ని ప్రజల్లో కల్పించడంలో రేవంత్‌రెడ్డి సక్సెస్ అవడంతో ఆయన నాయకత్వంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. అధిష్ఠానం తన సహజ లక్షణమైన ఢిల్లీ పెత్తనాన్ని వదులుకోలేకపోవడం,

సహజంగానే దూకుడు స్వభావం కలిగిన రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రిగా కూడా అదే

## కొన్ని గంటల్లో హైదరాబాద్‌కు వస్తున్నా..

మొదటిపేజీ తరువాయి

లండన్ పర్యటనను విజయవంతంగా ముగించుకున్నాను. మరికొన్ని గంటల్లో హైదరాబాద్‌కు వస్తున్నా. అక్కడికి వచ్చాక మిగిలిన అంశాలపై మాట్లాడతా. గత మూడు రోజులుగా పార్టీ, నేతలు, ప్రజల నుంచి లభించిన అద్భుతమైన మద్దతుకు కృతజ్ఞతలు తెలుపుకొంటున్నాను" అని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

## ఆటో కార్మికులు సమ్మెను వెనక్కి తీసుకోవాలి: మంత్రి పొన్నం

మొదటిపేజీ తరువాయి

ఆదివారం సిద్దిపేట జిల్లా కోహెడ మండలం శనిగరంలో 'పల్లె పల్లెకు పొన్నం అన్న, పల్లె పల్లెల్లో ప్రజాపాలన' కార్యక్రమంలో భాగంగా ఆయన విలేఖరులతో మాట్లాడారు. సమస్యలను పరిష్కరిస్తామని, సమ్మె నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. "ఆటో కార్మికుల కోసం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తున్నాం. 2015 తర్వాత ఆటో ఛార్జీలు పెంచలేదు. పెరిగిన ఖర్చులు పరిగణనలోకి తీసుకుని ఛార్జీల పెంపుపై ప్రత్యేక కమిటీ వేస్తాం. ఇందులో ఆటో కార్మికుల ప్రతినిధులు, రవాణా అధికారులను భాగస్వామ్యం చేస్తాం. అన్ని అంశాలపై చర్చించి నిర్ణయాలు తీసుకుంటాం. పాత ఆటోలను స్క్రాప్ చేసి.. ఎలక్ట్రిక్ ఆటోల కొనుగోలుకు ప్రభుత్వం సహకరిస్తుంది. దశల వారీగా ఎలక్ట్రిక్ ఆటోలను ప్రోత్సహించడమే మా లక్ష్యం. గ్రామాల్లోని ఆటో కార్మికుల సమస్యలు పరిగణనలోకి తీసుకుంటాం. డీజిల్, పెట్రోల్ ఆటోలను రెటిరోఫిట్‌మెంట్‌కు కొత్త పథకం తెస్తాం" అని తెలిపారు.

## శంషాబాద్‌లో మద్యం మత్తులో హల్‌చల్..

మొదటిపేజీ తరువాయి

శంషాబాద్: మద్యం మత్తులో ఓ ప్రయాణికుడు హల్‌చల్ చేసిన ఘటన శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో ఆదివారం చోటు చేసుకుంది. విమానాశ్రయం అధికారుల వివరాల ప్రకారం.. హైదరాబాద్‌కు చెందిన ఓ వ్యక్తి విమానంలో వారణాసి వెళ్లేందుకు టికెట్ తీసుకున్నాడు. తీవ్రమైన మద్యం మత్తులో విమానాశ్రయానికి చేరుకున్నాడు. అతి కష్టం మీద బోర్డింగ్ ప్రక్రియ పూర్తి చేసుకుని విమానం ఎక్కుతున్న క్రమంలో తూలుతుండడమే కాకుండా సిబ్బందితో దురుసుగా ప్రవర్తించాడు. దీంతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఎయిర్‌లైన్స్ ప్రతినిధులు ఆ ప్రయాణికుడిని వదిలేసి వెళ్లిపోయారు.

## ఆడుకునేందుకు స్నేహితుల ఇంటికి వెళ్లి.. లిఫ్ట్‌లో చిక్కుకుని బాలిక మృతి

మొదటిపేజీ తరువాయి

ఇంటి యజమానులు ఇటీవలే నూతనంగా లిఫ్ట్ ఏర్పాటు చేశారు. బాలిక మృతిపై తల్లిదండ్రుల ఆందోళనకు దిగారు. సత్తెనపల్లి డీఎస్పీ చైతన్య ఘటనాస్థలికి చేరుకుని పరిశీలించారు. రేవతి మృతిపై విచారణ చేపట్టారు.

## ఏపీ లిక్కర్ రవాణా కేసు..

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్‌లోని కొండాపూర్‌లో ఈడీ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. మద్యం రవాణా టెండర్లలో అక్రమాలు, నగదు లావాదేవీలపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు దర్యాప్తు చేస్తున్నారు. అరెస్ట్ అనంతరం వైద్యపరీక్షల నిమిత్తం కారుమూరిని ఈడీ అధికారులు ఆస్పత్రికి తరలించారు.

ఈ కేసులో ఇప్పటికే ముగ్గురు నిందితులు అరెస్టు అయ్యారు. అరెస్టు అయిన వారిలో కారుమూరి నాగేశ్వరరావు కుమారుడు సునీల్ కుమార్, ఏపీ బేవరేజెస్ మాజీ ఎండీ వాసుదేవరెడ్డి, రాజ్‌కెసిరెడ్డి ఉన్నారు. లిక్కర్ రవాణా టెండర్లలో సిగ్మా సప్లై చైన్ సొల్యూషన్స్‌ను ఫ్రంట్ కంపెనీగా ఉపయోగించినట్లు ఈడీ అనుమానిస్తోంది. ఈ కేసులో హవాలా లావాదేవీలపై కూడా దర్యాప్తు ముమ్మరం చేసింది.

## పార్టీ లైన్ దాటి మాట్లాడితే కఠిన చర్యలు: మహేశ్‌కుమార్ గౌడ్

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: కాంగ్రెస్ నేతలు ఎవరైనా పార్టీ నియమాలు దాటితే కఠిన చర్యలు తప్పవని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. ఏమైనా సమస్యలుంటే పార్టీలో అంతర్గతంగా చెప్పుకోవాలని.. దీనికోసం వివిధ కమిటీలు ఉన్నాయని చెప్పారు. అవసరమైతే దిల్లీ వెళ్లి ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌కు చెప్పుకోవచ్చన్నారు. అంతేకానీ పార్టీ లైన్ దాటి బహిరంగ విమర్శలు చేయొద్దని హితవు పలికారు. ఏఐసీసీ క్రమశిక్షణ కమిటీ పరిశీలన తర్వాత మంత్రి కొండా సురేఖపై చర్యలు ఉంటాయని మహేశ్‌గౌడ్ తెలిపారు. బీఆర్ఎస్, భాజపాలా తమది నియంతృత్వ పార్టీ కాదన్నారు. మాట్లాడటానికి పార్టీలో ప్రజాస్వామ్య స్వేచ్ఛ ఉంటుందని.. కానీ ఇష్టమొచ్చినట్లు మాట్లాడితే మాత్రం చర్యలు ఉంటాయని చెప్పారు.

కొండా సురేఖ కుమార్తె వ్యాఖ్యలతో పార్టీకి నష్టం జరుగుతోందని మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. "ముందు పార్టీ.. ఆ తర్వాతే వ్యక్తులు. పార్టీని కాపాడే బాధ్యత అందరిపై ఉంది. ఎవరైనా లైన్ దాటి మాట్లాడితే చర్యలు తప్పవు. పార్టీ అంతర్గత వ్యవహారాలు ప్రతిపక్షాలకు ఆయుధంగా మారుతున్నాయి. కొండా సురేఖపై కుట్ర చేయాల్సిన అవసరం ఎవరికీ లేదు. చిన్నారెడ్డికి కూడా నోటీసు ఇచ్చారు. సురేఖపై ఏ నిర్ణయమైనా పార్టీ తీసుకుంటుంది" అని వాకిటి శ్రీహరి అన్నారు.

## 24 నుంచి 26 వరకు వెంకయ్య నాయుడు పర్యటన

మొదటిపేజీ తరువాయి

నెల్లూరు కలెక్టరేట్ : మాజీ ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్య నాయుడు ఈ నెల 24వ తేదీ నుంచి 26 వరకు నెల్లూరు జిల్లాలో పర్యటించనున్నారని కలెక్టర్ హిమాన్షు శుక్లా ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆగస్టు 24వ తేదీ ఉదయం హైదరాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి బయలుదేరి, తిరుపతి అంతర్జాతీయ విమానాశ్రయానికి, అక్కడి నుంచి వెంకటాచలంలోని స్వర్ణభారత్ ట్రస్ట్‌కు చేరుకుంటారు. సాయంత్రం చౌటపాలెంలో శ్రీ కోదండరామస్వామి వారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా నిర్వహించే కల్యాణోత్సవంలో పాల్గొంటారు. ఆగస్టు 25వ తేదీ ఉదయం వై.ఆర్. జూనియర్ కళాశాల స్వర్ణోత్సవాల్లో పాల్గొంటారు. ఆగస్టు 26వ తేదీ ఉదయం స్వర్ణభారత్ ట్రస్ట్, వెంకటాచలం నుంచి గూడూరు రైల్వే స్టేషన్‌కు చేరుకుంటారు. అక్కడి నుంచి సంఘమిత్ర సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌లో తమిళనాడులోని పెరంబూరు రైల్వే స్టేషన్‌కు చేరుకుంటారని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో వివరించారు.

## ఒకే కుటుంబంలో ముగ్గురు మృతి..

మొదటిపేజీ తరువాయి

మహారాష్ట్ర లోని ఛత్రపతి శంభాజీనగర్ జిల్లాలో ఇటీవల ఐ ఫోన్ వివాదమై ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ ఘటనకు ఒకరోజు ముందు యువకుడి తల్లి సంగీత తన యూట్యూబ్ ఛానల్‌లో పెట్టిన వీడియో ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. మానవ సంబంధాలు, ప్రేమ విలువలను వీడియోలో వివరించారు. మన ప్రేమను విలువైనదిగా భావించే వ్యక్తికే మనస్ఫూర్తిగా ఏదైనా చేయాలని సూచించారు. విలువ ఇవ్వని వ్యక్తి కోసం ఎంత చేసినా ప్రయోజనం ఉండదని పేర్కొన్నారు. రెండు వైపులా కాలితేనే చపాతీ రుచిగా ఉంటుందంటూ కుటుంబ బంధాల ప్రాధాన్యాన్ని వివరించారు. తన యూట్యూబ్ ఛానల్‌లో తరచూ మోటివేషనల్ వీడియోలను పంచుకుంటూ ఉంటారు. ప్రస్తుతం ఆమె ఛానల్‌కు 29వేల మంది సబ్‌స్క్రైబర్లు ఉన్నారు. తన కుమారుడితో కలిసి షార్ట్ వీడియోలను చేస్తుంటారు. ఆరేళ్ల కిందట పెద్ద కుమారుడు అనారోగ్యంతో మరణించిన సమయం నుంచి ఆమె తన భర్తకు దూరంగా ఉంటున్నారు. భర్తకు దూరం కావడానికి, కుటుంబంలో తలెత్తిన మనస్పర్థలకు ఆడపడుచుల ప్రవర్తనే కారణమని తీవ్ర ఆరోపణలు చేశారు.

8.7 కోట్ల మంది యువతకు 'పని'లేదు

కునాల్ అనే యువకుడు ఐఫోన్ ఈఎంఐ డబ్బుల కోసం గొడవపడి కొండపై నుంచి దూకగా.. అతన్ని కాపాడే ప్రయత్నంలో తండ్రి మురళీధర్ లోయలో పడిపోయాడు. కళ్లెదుటే భర్త, కుమారుడు మృతి చెందడం తట్టుకోలేక.. సంగీత కూడా అదే కొండపై నుంచి దూకి ప్రాణాలు విడిచిన హృదయవిదారక ఘటన ఇటీవల తీవ్ర కలకలం రేపింది.

## ప్రపంచంలో రక్తపుటేరుల వాసన పసిగట్టే 'డాల్ఫిన్'..!

మొదటిపేజీ తరువాయి

దీంతో ఇక్కడ కార్యకలాపాలు ఊపందుకుంటే ప్రపంచ శాంతికి విఘాతమే అని నమ్ముతారు. తాజాగా చాలా ఏళ్ల తర్వాత ఈ గని వద్ద కార్యకలాపాలు జోరందుకొన్నాయి. అదే ఆస్ట్రేలియా కింగ్ ఐలాండ్‌లోని 'ది డాల్ఫిన్ మైన్' . ఇది ప్రపంచంలోనే అత్యంత పెద్దది, లోతైన టంగ్‌స్టన్ గని అదే.

సాధారణంగా టంగ్‌స్టన్ అత్యంత దృఢంగా ఉండే లోహం. దీంతో సాయుధ కవచాలు, వాటిని ఛేదించే ఆయుధాలను తయారు చేస్తుంటారు. నిరుడు శతాబ్దం నుంచి యుద్ధసమయాల్లో తెరిచి.. శాంతి వేళ మూసివేస్తున్నారు. మొదటిసారి 1917లో ఈ గనిని తెరిచారు. అప్పట్లో తొలి ప్రపంచ యుద్ధం తారాస్థాయికి చేరుకోవడంతో.. టంగ్‌స్టన్ అవసరాల నిమిత్తం దీనిని తెరిచారు. కానీ, మూడేళ్ల తర్వాత ఆ సమరం ముగియడంతో.. ఆ లోహ అవసరాలు గణనీయంగా తగ్గాయి. ఫలితంగా గనిలో కార్యకలాపాలు నిలిచిపోయాయి. మరో సారి రెండో ప్రపంచ యుద్ధాని కంటే ముందే 1938లో టంగ్‌స్టన్ డిమాండ్ పెరిగింది. ఫలితంగా డాల్ఫిన్ గని మళ్లీ తెరుచుకొంది. ఇక కొరియా యుద్ధం, వియత్నాం వార్ వేళ కూడా తెరుచుకొంది. ప్రచ్ఛన్న యుద్ధం వేళ సుదీర్ఘకాలం ఇక్కడ తవ్వకాలు జరిగాయి. 1989లో బెర్లిన్ గోడ కూలిన 12 నెలల్లోనే మళ్లీ మూసుకుపోయింది. దాదాపు 30 ఏళ్లగా పెద్దగా డిమాండ్ లేకపోవడంతో.. ఇక్కడి భారీ గోతులు నీటితో నిండిపోయాయి.

టంగ్‌స్టన్‌కు భారీ డిమాండ్..!

రష్యా అధ్యక్షుడు పుతిన్ ఉక్రెయిన్‌పై దాడి ప్రకటించడానికి కొన్ని వారాల ముందు హఠాత్తుగా ఇక్కడ కార్యకలాపాలు జోరందుకొన్నాయి. యుద్ధాల కారణంగా పెరిగిన టంగ్‌స్టన్ డిమాండ్‌కు అనుగుణంగా సరఫరా పెంచేందుకు శరవేగంగా కార్యకలాపాలు జరుగుతున్నాయి. ఎట్టకేలకు ఈ ఏడాది సెప్టెంబర్‌లో అండర్‌గ్రౌండ్ ఓర్‌ను వెలికి తీసి ఎగుమతి చేయనున్నారు.

మరోవైపు రేర్‌ఎర్త్ మినరల్స్ పోటీ కూడా ఆజ్యంపోసింది. దీంతో భారీ ధర చెల్లించి కూడా ఈ లోహం కొనుగోలు చేసేందుకు పోటీ నెలకొంది. ప్రపంచంలో అత్యధికంగా టంగ్‌స్టన్‌ను చైనా ఉత్పత్తి చేస్తుంది. తైవాన్‌ను ఆక్రమించేందుకు అది సన్నాహాలు చేస్తున్న నేపథ్యంలో సైనిక శక్తిని పెంచుకొంటోంది.

మరోవైపు అమెరికా కూడా కజకిస్థాన్లోని అతిపెద్ద గనిపై 1.6 బిలియన్ డాలర్లు వెచ్చించేందుకు ఒప్పందం చేసుకొంది. అగ్రరాజ్య ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థల్లో టంగ్‌స్టన్‌దే అత్యంత కీలక భూమిక. ఇరాన్‌తో యుద్ధం కారణంగా అమెరికా వద్ద ఆ లోహ నిల్వలు గణనీయంగా పడిపోయాయి.

ఇక ఒక డ్రైమెట్రిక్ టన్ యూనిట్ (సుమారు 7.93 కిలోల) టంగ్‌స్టన్ లోహం ధర ప్రస్తుతం 2,800 డాలర్ల వరకు ఉంది. ఇక 2025 సంవత్సరం చివరికి వచ్చే కొద్దీ 350 డాలర్లుగా ఉన్న ధర.. ఈ ఏడాది జూన్ నాటికి ధర కొన్ని రెట్లు పెరిగి 2950 డాలర్లకు చేరింది.

అమెరికాది వలసవాదమే.. ఇరాన్ మండిపాటు

సాయుధ కవచాలను చీల్చుకెళ్లే తూటాలు, క్షిపణి విడిభాగాలు, రాకెట్ నాజిల్స్, రేడియేషన్ షీల్డ్‌లు వంటివి ఈ లోహంతో తయారవుతాయి. దీంతోపాటు హైస్పీడ్ కటింగ్ టూల్స్, సైనిక వాహనాల కవచాల్లో వినియోగిస్తారు.

## అందుకే.. ఖలిస్థానీ ఉగ్రవాది నిజ్జర్‌ను చంపేశాం: గోల్డీబ్రార్

మొదటిపేజీ తరువాయి

ఖలిస్థానీ ఉగ్రవాది హర్దీప్ సింగ్ నిజ్జర్ హత్య కేసులో కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. నిజ్జర్‌ను తామే చంపినట్లు గ్యాంగ్‌స్టర్ గోల్డీ బ్రార్ పేర్కొన్నాడు. ఈ విషయం ఓ ఆడియో లీక్ ద్వారా వెల్లడైంది. యూకేలోని ఖలిస్థానీ ఉగ్రవాది పరమ్‌జిత్ సింగ్ పమ్మా, గోల్డీ బ్రార్ మధ్య జరిగిన సంభాషణలో ఈ విషయం వెలుగుచూసింది. ఈ ఆడియోలో బ్రార్ మాట్లాడుతూ.. తమ టీమ్ నిజ్జర్‌ను ఎందుకు చంపాల్సి వచ్చిందో పేర్కొన్నాడు.

నిజ్జర్ డ్రగ్ నెట్‌వర్క్‌లో పాల్గొన్న వారికి మద్దతు ఇస్తూ.. తన సొంత ప్రయోజనాల కోసం ప్రోత్సహిస్తున్నట్లు బ్రార్ ఆరోపించాడు. నిజ్జర్ అక్రమ ఆయుధాల వ్యాపారంలో ఉన్నాడని, అతడిని చంపడానికి ఇది కూడా ఓ కారణమని చెప్పాడు. ప్రతి ఒక్కరూ తాము చేసిన పనులకు పరిణామాలు ఎదుర్కోవాల్సిందే అని బ్రార్ చివరగా అన్నాడు.

బంగ్లాదేశ్‌లో ఘోరం.. హిందూ టీచర్ ఫ్యామిలీ దారుణ హత్య

మరోవైపు నిజ్జర్ హత్యపై గోల్డీబ్రార్‌పై అమెరికాలో ఇప్పటికే కేసు నమోదైంది. నిజ్జర్‌ను హత్య చేయాలని బ్రార్ నుంచి ఆదేశాలు అందాయని అమెరికా దర్యాప్తు అధికారులు ఛార్జిషీట్‌లో పేర్కొన్నారు. హర్దీప్ సింగ్ నిజ్జర్ 2023లో కెనడాలోని బ్రిటిష్ కొలంబియాలోని సర్రే ప్రాంతంలో హత్యకు గురైన గురయ్యాడు. ఈ ఘటన వెనక భారత ఏజెంట్ల హస్తం ఉందంటూ అప్పట్లో కెనడా ప్రధానిగా ఉన్న ట్రూడో చేసిన ఆరోపణలతో ఇరుదేశాల మధ్య ఉద్రిక్తతలు భగ్గుమన్నాయి. అనంతరం ఈ కేసులో భారత అధికారుల ప్రమేయం ఉన్నట్లుగా ఎలాంటి ఆధారాలు లేవని కెనడా పోలీసులు ప్రకటించారు.

## శ్రీవారి ఆలయంలో శాస్త్రోక్తంగా పవిత్రోత్సవాలు

తిరుమల: తిరుమల శ్రీవారి ఆలయంలో పవిత్రోత్సవాలు ఆదివారం శాస్త్రోక్తంగా ప్రారంభమయ్యాయి. మొదటిరోజు పవిత్ర ప్రతిష్ట నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ మలయప్ప స్వామి వారిని పవిత్ర మండపంలోని యాగశాలకు వేంచేపు చేశారు. అక్కడ హోమాలు తదితర వైదిక కార్యక్రమాలు చేపట్టారు. అనంతరం సంపంగి ప్రాకారంలో వేడుకగా స్నపన తిరుమంజనం నిర్వహించారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, చందనం, పసుపు తదితర సుగంధద్రవ్యాలతో విశేషంగా అభిషేకం చేశారు. అనంతరం వేద పండితులు పంచసూక్తాలను పఠించారు. ఆ తర్వాత పవిత్ర ప్రతిష్ట జరిగింది. మధ్యాహ్నం స్వామి, అమ్మవార్లకు విశేష సమర్పణ చేశారు.

సాయంత్రం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీమలయప్ప స్వామివారు ఆలయ నాలుగు మాడ వీధుల్లో విహరించి భక్తులకు దర్శనమిస్తారు. రాత్రి యాగశాలలో వైదిక కార్యక్రమాలు జరగనున్నాయి. ఈ కార్యక్రమంలో తిరుమల శ్రీశ్రీశ్రీ పెద్దజీయర్ స్వామి, శ్రీశ్రీశ్రీ చిన్నజీయర్ స్వామి, తితిదే ఈవో ముద్దాడ రవిచంద్ర, అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి, తితిదే బోర్డు సభ్యులు నన్నపనేని సదాశివరావు, శ్రీవారి ఆలయ డిప్యూటీ ఈవో లోకనాథం, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# జర్నలిస్టు కాలనీకి మౌలిక సదుపాయాలు త్వరలో కల్పిస్తాం

**- ప్రజా పాలనలో ప్రభుత్వంలో జర్నలిస్టుల సంక్షేమానికి కట్టుబడి ఉంటాం మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు**



వేములవాడ / ప్రజాదివాస్ ఆగస్టు 23

జర్నలిస్టు కాలనీలో మౌలిక సదుపాయాలను త్వరలోనే కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని వేములవాడ మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు అన్నారు. ఆదివారం మున్సిపల్ వైస్ చైర్మన్ నరాల శేఖర్, ఆరో వార్డు కౌన్సిలర్ కాస శ్రీనివాసులతో కలిసి నాంపల్లి శివారులోని జర్నలిస్టు కాలనీని వారు సందర్శించారు. వేములవాడ మున్సిపాలిటీ పరిధిలోని ఆరో వార్డులో, నాంపల్లి శివారులో 391 సర్వే నంబర్లో ప్రభుత్వం జర్నలిస్టులకు నివేశన స్థలాలను కేటాయించిన విషయం తెలిసిందే. గత మూడేళ్లుగా పలువురు జర్నలిస్టులు కాలనీలో ఇళ్ల నిర్మాణాలను చేపడుతున్నారు. అయితే విద్యుత్, డ్రైనేజీ, తాగునీరు,రోడ్లు తదితర మౌలిక సదుపాయాలు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్ని స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ దృష్టికి జర్నలిస్టులు తీసుకెళ్లారు.స్పందించిన ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ జర్నలిస్టు కాలనీని సందర్శించి అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని మున్సిపల్ చైర్మన్‌ను ఆదేశించారు. ఈ నేపథ్యంలో కాలనీని సందర్శించిన పుల్కం రాజు మాట్లాడుతూ ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా నిలుస్తూ ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకొచ్చే జర్నలిస్టుల కాలనీలో అవసరమైన మౌలిక సదుపాయాలను తక్షణమే కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. వైస్ చైర్మన్ నరాల శేఖర్, ఆరో వార్డు కౌన్సిలర్ కాస శ్రీనివాసులు మాట్లాడుతూ కాలనీలో నెలకొన్న సమస్యలను పరిశీలించి సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకొని పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.ఈ సందర్భంగా ౹ఖఔజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాట్లాడుతూ.. గత ప్రభుత్వం జర్నలిస్టులకు నివేశన స్థలాలను కేటాయించిందని, ప్రస్తుత ప్రభుత్వం కాలనీలో మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటు పెండింగ్‌లో ఉన్న జర్నలిస్టుల నివేశన స్థలాల సమస్యలను కూడా పరిష్కరించాలని కోరారు.అనంతరం కార్యక్రమానికి హాజరైన మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, వైస్ చైర్మన్ నరాల శేఖర్, కౌన్సిలర్ కాస శ్రీనివాసులను ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రాపల్లి శ్రీనివాస్ శాలువాలతో సత్కరించి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జర్నలిస్టు కాలనీకి చెందిన పలువురు విలేకరులు పాల్గొన్నారు.

# భక్తులతో మర్యాదగా ఉండాలి.. డబ్బులడిగితే చర్యలు: ఈవో రమాదేవి

**- భీమేశ్వరాలయంలో భక్తుల సందడి.. ఈవో ప్రత్యేక పర్యవేక్షణ**

వేములవాడ / ప్రజాదివాస్ ఆగస్టు 23



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థాన అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయం ఆదివారం సెలవు దినం కావడంతో భక్తులతో కిటకిటలాడింది. పెద్ద సంఖ్యలో తరలివచ్చిన భక్తులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ కార్యనిర్వహణాధికారి (ఈవో) ఎల్. రమాదేవి ఆలయ ప్రాంగణాన్ని స్వయంగా పరిశీలించి ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఆలయంలో ఎల్లప్పుడూ పారిశుభ్రత కాపాడాలని, భక్తులతో మర్యాదగా వ్యవహరించాలని, వారి వద్ద ఎట్టి పరిస్థితుల్లోనూ డబ్బులు తీసుకోకూడదని సిబ్బందిని ఆదేశించారు. ఎస్పీఎఫ్, హోంగార్డు సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ ఆలయంలో ఫోటోలు, వీడియోలు తీయకుండా చూడాలని, నిష్క్రమణ మార్గం ద్వారా ఎవరినీ లోపలికి అనుమతించవద్దని సూచించారు. అక్రమ వసూళ్లు లేదా భక్తులకు ఇబ్బందులు కలిగించే ఘటనలు జరిగితే వెంటనే అధికారులకు సమాచారం అందించి చర్యలు తీసుకోవాలన్నారు. క్యూ లైన్లలోని భక్తులను కలిసి సౌకర్యాలపై ఆరాతీసిన ఈవో, లడ్డూ ప్రసాద కౌంటర్‌ను పరిశీలించి సేవలపై పలు సూచనలు చేశారని ఆలయ పీఆర్ఓ పెరిక శ్రీనివాస్ తెలిపారు.

# వేములవాడలో నిలిచిపోయిన ఇంటిగ్రేటెడ్ మార్కెట్ పనులు.. ప్రజలకు ఇబ్బందులు

**- రూ.4.50 కోట్ల ప్రాజెక్టు అర్ధాంతరంగా నిలిచివేత 2022లో కేటీఆర్ శంకుస్థాపన చేసిన మార్కెట్ ఇప్పటికీ పూర్తి కాలేదు**

**- రోడ్లపైనే వ్యాపారం.. ట్రాఫిక్, పారిశుద్ధ్య సమస్యలతో ప్రజల అవస్థలు వెంటనే నిర్మాణం పూర్తి చేయాలని పట్టణవాసులు, వ్యాపారుల డిమాండ్**



వేములవాడ / ప్రజాదివాస్, ఆగస్టు 23

వేములవాడ పట్టణంలో రూ.4.50 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టిన ఇంటిగ్రేటెడ్ వెజ్ అండ్ నాన్-వెజ్ మార్కెట్ నిర్మాణం ఏళ్లుగా పూర్తికాకపోవడంతో ప్రజలు, వ్యాపారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గత ప్రభుత్వ హయాంలో 2022లో అప్పటి మంత్రి కేటీఆర్ వ్యవసాయ మార్కెట్ యార్డ్ ప్రాంగణంలో ఈ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించారు.పట్టణ ప్రజలకు, రాజన్న దర్శనానికి వచ్చే భక్తులకు ఒకే చోట పరిశుభ్రమైన వాతావరణంలో కూరగాయలు, మాంసం విక్రయాలు అందుబాటులో ఉంచాలనే లక్ష్యంతో ఈ మార్కెట్‌ను నిర్మించేందుకు ప్రణాళిక రూపొందించారు. అయితే పనులు ప్రారంభమైన కొద్ది రోజులకే నిర్మాణం నిలిచిపోవడంతో భవనం అసంపూర్తిగా మిగిలిపోయింది.ప్రస్తుతం సరైన మార్కెట్ సదుపాయం లేక వ్యాపారులు పట్టణంలోని ప్రధాన రోడ్లపైనే వ్యాపారం నిర్వహించాల్సి వస్తోంది. దీంతో నిత్యం ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతుండగా, పారిశుద్ధ్య సమస్యలు కూడా పెరుగుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.లక్షలాది రూపాయల ప్రజాధనంతో చేపట్టిన ఈ ప్రాజెక్టు పర్యవేక్షణ లోపంతో మధ్యలోనే నిలిచిపోవడం పట్ల ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు, సంబంధిత ప్రజాప్రతినిధులు స్పందించి నిలిచిపోయిన నిర్మాణ పనులను వెంటనే పునఃప్రారంభించి, మార్కెట్‌ను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని వేములవాడ ప్రజలు, వ్యాపారులు కోరుతున్నారు.

# తిమ్మాపూర్‌లో వృద్ధురాలి అనుమానాస్పద మృతి



జగిత్యాల జిల్లా / ప్రజాదివాస్ ఆగస్టు 23

జగిత్యాల రూరల్ మండలం తిమ్మాపూర్ గ్రామంలో బడుగు దుబ్బరాజు అనే వృద్ధురాలు అనుమానాస్పద స్థితిలో మృతి చెందడం స్థానికంగా కలకలం రేపింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... తిమ్మాపూర్‌కు చెందిన దుబ్బరాజు మృతదేహం అనుమానాస్పదంగా పడి ఉండటాన్ని గమనించిన గ్రామస్థులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు.సమాచారం అందుకున్న డీఎస్పీ పురుషోత్తం రెడ్డి, రూరల్ సీఐ సుధాకర్, ఎస్సై ఉమాసాగర్‌లు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. వృద్ధురాలు ప్రమాదవశాత్తు మృతి చెందిందా లేక దీని వెనుక ఇతర కారణాలు ఏమైనా ఉన్నాయా అనే పలు కోణాల్లో పోలీసులు లోతుగా దర్యాప్తు చేస్తున్నారు. ఘటనా స్థలంలో కీలక ఆధారాలు సేకరించినట్లు అధికారులు తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకుని విచారణ వేగవంతం చేసినట్లు రూరల్ పోలీసులు వెల్లడించారు.

# తెలంగాణ రక్షణ సేన యూఏఈ అధ్యక్షుడిగా శేఖర్ గౌడ్ నియామకం

**- గల్ఫ్ కార్మికుల సేవలకు గుర్తింపు.. టీఆర్ఎస్ యూఏఈ అధ్యక్ష బాధ్యతలు అప్పగింత**

**- ప్రవాస తెలంగాణ ప్రజల సమస్యల పరిష్కారానికి మరింత కృషి చేస్తా: శేఖర్ గౌడ్**



హైదరాబాద్ / ప్రజాధివాస్ ఆగస్టు 23

తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) యూఏఈ అధ్యక్షుడిగా ప్రముఖ సామాజిక సేవకుడు, యువ నాయకుడు ఆరె శేఖర్ గౌడ్ నియమితులయ్యారు. ఈ మేరకు పార్టీ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత, ప్రధాన కార్యదర్శి నవీన్ ఆచారి ఆయనకు నియామక పత్రాన్ని అందజేశారు.పార్టీ బలోపేతంతో పాటు యూఏఈలో నివసిస్తున్న తెలంగాణ ప్రవాసులు, గల్ఫ్ కార్మికుల సమస్యల పరిష్కారానికి మరింత చురుకుగా పనిచేయాలని శేఖర్ గౌడ్‌కు సూచించినట్లు పార్టీ నాయకత్వం తెలిపింది.గత కొన్ని సంవత్సరాలుగా గల్ఫ్ కార్మికుల రక్షణ సమితి, తెలంగాణ జాగృతి కార్యక్రమాల ద్వారా శేఖర్ గౌడ్ ప్రవాస తెలంగాణ ప్రజలకు అండగా నిలుస్తూ వారి సమస్యల పరిష్కారంలో కీలక పాత్ర పోషిస్తున్నారు. ప్రస్తుతం జీడబ్ల్యూపీసీ సంస్థ ఉపాధ్యక్షుడిగా కొనసాగుతున్న ఆయనకు ఈ బాధ్యతలు అప్పగించడంపై యూఏఈలోని తెలంగాణ ప్రవాసులు, గల్ఫ్ కార్మికులు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా శేఖర్ గౌడ్ మాట్లాడుతూ, తనపై నమ్మకంతో ఈ బాధ్యతలు అప్పగించిన పార్టీ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత, ప్రధాన కార్యదర్శి నవీన్ ఆచారికి కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ ప్రజల సంక్షేమం, గల్ఫ్ కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం మరింత సమర్థవంతంగా పనిచేస్తానని పేర్కొన్నారు.శేఖర్ గౌడ్ నూతన బాధ్యతల్లో విజయవంతంగా రాణించి యూఏఈలోని తెలంగాణ సమాజానికి మరిన్ని సేవలు అందించాలని ప్రవాసులు, మిత్రులు, శ్రేయోభిలాషులు ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

# తుర్కపల్లి గ్రామంలో విషాదఛాయలు.. ఉరివేసుకుని యువకుడు మృతి

ఎల్లారెడ్డిపేట మండలం / ప్రజాదివాస్ ఆగస్టు 23



తుర్కపల్లి గ్రామంలో విషాద ఘటన చోటుచేసుకుంది. ఒక్కగానొక్క కొడుకు ఉరి వేసుకుని మృతి చెందడంతో తల్లిదండ్రులు కన్నీరుమున్నీరవుతున్నారు. ఎల్లారెడ్డిపేట మండలం బండలింగంపల్లి గ్రామానికి చెందిన దేవయ్య, బాలలక్ష్మి దంపతుల కుమారుడు ( ఒక్క కొడుకు ) కొండ ముంజ ఆదిత్య ఉరివేసుకొని మృతి చెందాడు. గత కొన్ని సంవత్సరాలుగా ఆదిత్య తల్లి బాలలక్ష్మి తన స్వగ్రామమైన తుర్కపల్లిలో ఉంటున్నారు. ఆదిత్య (17)ఇంటర్ వరకు చదువుకొని, ఈ సంవత్సరం ఐటీఐలో చేరాడు.అయితే ఆదిత్య సాయంత్రం 4:30 నిమిషాల ప్రాంతంలో ఉరివేసుకొని మృతి చెందడం కుటుంబ సభ్యులను, గ్రామస్థులను తీవ్ర విషాదానికి గురిచేసింది. అతడు ఈ ఘటనకు పాల్పడటానికి గల కారణాలు తెలియాల్సి ఉంది. ఘటనపై పోలీసులు వివరాలు సేకరిస్తూ దర్యాప్తు చేస్తున్నారు. పూర్తి వివరాలు పోలీసుల విచారణలో వెలుగులోకి రావాల్సి ఉంది.

# మున్నూరు కాపు సత్రంలో అదనపు గదులను ప్రారంభించిన విప్



వేములవాడ / ప్రజాదివాస్ ఆగస్టు 23

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని శ్రీ రాజరాజేశ్వర మున్నూరు కాపు నిత్య అన్నదాన సత్రంలో నూతనంగా నిర్మించిన అదనపు గదులను రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. వారు మాట్లాడుతూ ఆదనపు గదుల నిర్మాణానికి దాతలు, కుల పెద్దలు అందిస్తున్న సహకారం అభినందనీయమని పేర్కొన్నారు. రాజకీయాలకు అతీతంగా మున్నూరు కాపు కుల అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు.అదనపు గదుల నిర్మాణానికి సహకరిస్తున్న ప్రతి ఒక్కరికీ శుభాకాంక్షలు తెలిపారు..

ప్రజా దివాన్ TGTEL/25/A0827 తెలుగు దినపత్రిక

24-08-2026

# ప్రజావాణి కార్యక్రమం మండల ప్రజలు సదివినియోగం చేసుకోవాలి

**- ఎంపీడీవో లచ్చాలు**



ముస్తాబాద్/ ఆగస్టు 23 ప్రజా దివాస్

రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల పరిషత్ కార్యాలయంలో ప్రతి సోమవారం ఉదయం 10 గంటల నుండి ఒంటిగంట వరకు నిర్వహించే,ప్రజావాణి కార్యక్రమాన్ని మండల ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని మండల అభివృద్ధి అధికారి లచ్చాలు మండల ప్రజలకు విజ్ఞప్తి చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలనలో భాగంగా ప్రజలకు తమ సమస్యల పరిష్కారం కొరకు దూరప్రాంతాలకు జిల్లా కేంద్రాలకు వెళ్లకుండా సమయం వృధా కాకుండా అందుబాటులో ఉండే విధంగా ప్రతి సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో సంబంధిత అన్ని శాఖల అధికారులతో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం,జరుగుతుందని ఈ కార్యక్రమానికి సంబంధిత అధికారులు సమయపాలన పాటించి కార్యక్రమానికి హాజరై మండల ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని వారన్నారు

# సిరిసిల్లలో సీఐటీయూ జాతీయ సమావేశాలు.. 'వర్కర్ టు ఓనర్' అమలు చేయాలని డిమాండ్

**- పవర్‌లూమ్‌లకు 10 హెచ్‌పీ వరకు ఉచిత విద్యుత్ అందించాలి**

**- పరిశ్రమ సమస్యలు తీర్చకుంటే పోరాటాలు తప్పవు: కరుమలయన్, చెరుపల్లి సీతారాములు**

రాజన్న సిరిసిల్ల జిల్లా / ప్రజాదివాస్ ఆగస్టు 23



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు టెక్స్‌టైల్, పవర్‌లూమ్ పరిశ్రమల అభివృద్ధి సహా కార్మికుల సంక్షేమానికి ప్రత్యేక కృషి చేయాలని సీఐటీయూ అఖిల భారత కార్యదర్శి కరుమలయన్, మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు డిమాండ్ చేశారు. సిరిసిల్లలోని గాజుల మల్లయ్య ఫంక్షన్ హాల్‌లో ఆదివారం నిర్వహించిన సీఐటీయూ టెక్స్‌టైల్, పవర్‌లూమ్ జాతీయ సమావేశాల బహిరంగ సభలో వారు మాట్లాడారు. వ్యవసాయ రంగం తర్వాత అత్యధిక మందికి ఉపాధినిస్తున్న టెక్స్‌టైల్ పరిశ్రమ అభివృద్ధికి కేంద్రం నిధులు కేటాయించకుండా కార్మిక హక్కులను కాలరాస్తోందని మండిపడ్డారు.రాష్ట్రంలో పవర్‌లూమ్ రంగానికి నిలయమైన సిరిసిల్లలో వర్కర్ టు ఓనర్ పథకాన్ని ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని కోరారు. పవర్‌లూమ్ పరిశ్రమకు 10 హెచ్‌పీ వరకు ఉచిత విద్యుత్ అందించాలని, ప్రత్యేకంగా వెల్ఫేర్ బోర్డును ఏర్పాటు చేసి సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని స్పష్టం చేశారు. సమస్యలు పరిష్కరించకుంటే సీఐటీయూ, పవర్‌లూమ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు మూషం రమేష్, ప్రధాన కార్యదర్శి కూరపాటి రమేష్, సీఐటీయూ వివిధ రాష్ట్రాల ప్రతినిధులు చంద్రన్, సునీల్ చౌహాన్, అశోకన్, పెరుమాళ్, గంజి మురళి, సోమన్న, ఎగమంటి ఎల్లారెడ్డి, కోడం రమణ తదితరులు పాల్గొన్నారు.

# హత్య కేసు చేదనా సిపి చేతుల మీదుగా ప్రశంస పత్రం

**- కానిస్టేబుల్ సిద్ధుల అశోక్ గూడూర్**

ముస్తాబాద్/ ఆగస్టు 23 ప్రజా దివాస్



రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం గూడూరు గ్రామానికి చెందిన సిద్దుల అశోక్ సిద్దిపేట కమిషనరేట్‌లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తూ సిద్దుల అశోక్ నేరాల ఛేదనలో మంచి ప్రతిభ కనబరిచి నేర కేసులను సేదించడంలో ప్రతిభ కనబరిచిన దుబ్బాక, భూంపల్లి పోలీస్ పరిధిలో చోటుచేసుకున్న హత్య కేసులను సమర్థవంతంగా ఛేదించడంలో కీలకంగా వ్యవహరించినందుకు సిద్దిపేట సీపీ మేడమ్ చేతుల మీదుగా ప్రశంసా పత్రంతో పాటు నగదు బహుమతిని అశోక్ అందుకున్నారు. విధి నిర్వహణలో అశోక్ కనబరిచిన ప్రతిభను ఉన్నతాధికారులు అభినందించారు.

# ఉచిత మెడికల్ క్యాంపును సందర్శించిన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

వేములవాడ / ప్రజాదివాస్ ఆగస్టు 23

వేములవాడ మున్సిపల్ పరిధిలో బిగ్ టీవీ, జవీ= హాస్పిటల్ సంయుక్తంగా నాగుల విష్ణు ప్రసాద్ అధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత మెడికల్ క్యాంపు ను రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సందర్శించారు. ఈ సందర్భంగా విప్ మాట్లాడుతూ పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతోందన్నారు. అదే సమయంలో ప్రైవేట్ ఆస్పత్రులు కూడా సామాజిక బాధ్యతతో గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఉచిత మెగా హెల్త్ క్యాంపులు నిర్వహించి ప్రజలకు వైద్య పరీక్షలు, అవసరమైన సలహాలు అందించడం అభినందనీయమన్నారు.బిగ్ టీవీ కేవలం వార్తా ప్రసారాలకే పరిమితం కాకుండా సామాజిక బాధ్యతగా ప్రజలకు సేవలందించేందుకు ముందుకు రావడం అభినందనీయమన్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో ఇప్పటికే సుమారు 740కి పైగా మెగా హెల్త్ క్యాంపులు నిర్వహిస్తూ ప్రజలకు వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తున్న బిగ్ టీవీ యాజమాన్యాన్ని అభినందించారు. ఇలాంటి హెల్త్ క్యాంపుల ద్వారా ప్రజలు తమ ఆరోగ్య పరిస్థితిని ముందుగానే తెలుసుకునే అవకాశం ఉంటుందని, అనారోగ్య సమస్యలు గుర్తించిన వారికి తదుపరి వైద్య చికిత్సకు మార్గదర్శనం లభిస్తుందని పేర్కొన్నారు. జవీ= హాస్పిటల్ ఆధ్వర్యంలో అవసరమైన వారికి వైద్య సహకారం అందించేందుకు ముందుకు రావడం అభినందనీయమన్నారు. పేద ప్రజలకు వైద్యపరమైన ఇబ్బందులు ఎదురైనప్పుడు ప్రభుత్వం తరఫున సీఎం రిలీఫ్ ఫండ్, ఎల్‌ఓసీల ద్వారా సహాయం అందిస్తున్నామని తెలిపారు. అలాగే నిమ్స్‌లో వైద్య సదుపాయాలను పెంపొందించడంతో పాటు టిమ్స్ సేవలను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు పేర్కొన్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం కింద గతంలో ఉన్న రూ.2 లక్షల పరిమితిని రూ.10 లక్షలకు పెంచి పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించేలా ప్రభుత్వం



చర్యలు తీసుకుందని తెలిపారు.బిగ్ టీవీ, జవీ= హాస్పిటల్ సంయుక్తంగా వేములవాడలో మెగా హెల్త్ క్యాంప్ ఏర్పాటు చేయడం వల్ల ఈ ప్రాంత ప్రజలకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని, ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని నిర్వహించాలని కోరారు. ప్రభుత్వం అందిస్తున్న వైద్య సదుపాయాలతో పాటు స్వచ్ఛంద సంస్థలు, ప్రైవేట్ ఆస్పత్రులు సామాజిక బాధ్యతతో చేపట్టే కార్యక్రమాలు పేదలకు మరింత ఉపయోగపడతాయని అన్నారు.

# నారాయణపూర్‌ను వెంటనే ముంపు గ్రామంగా ప్రకటించాలి శాంతియుత నిరసనలపై లాఠీఛార్జ్ దారుణం: అక్కెనపెల్లి కరుణాకర్

**- ప్రజలపై అక్రమ కేసులు ఎత్తివేయాలి.. ఎమ్మెల్యే తీరుపై మాజీ సర్పంచుల జేఏసీ ఆగ్రహం**

గంగాధర మండలం / ఆగస్టు 23 ప్రజాదివాస్

ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు కరీంనగర్ జిల్లా గంగాధర మండలం నారాయణపూర్ గ్రామాన్ని వెంటనే ముంపు గ్రామంగా ప్రకటించి ప్రజలకు న్యాయం చేయాలని మాజీ సర్పంచుల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు అక్కెనపెల్లి కరుణాకర్ డిమాండ్ చేశారు.నారాయణపూర్ గ్రామ ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం శాంతియుతంగా నిరసన తెలుపుతుండగా పోలీసు వ్యవస్థను అడ్డుపెట్టుకుని లాఠీఛార్జ్ చేయించడం, అరెస్టులు చేయించడం అత్యంత దురదృష్టకరమని ఆయన మండిపడ్డారు. ఈ ఘటనలో ఓ మహిళ కాలు విరగడం బాధాకరమని పేర్కొన్నారు.ఎన్నికల సమయంలో ప్రజలకు హామీలు ఇచ్చి గెలిచిన స్థానిక ఎమ్మెల్యే ప్రస్తుతం ప్రజల సమస్యలను పరిష్కరించకుండా, అక్రమ కేసులతో భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. ప్రజల న్యాయమైన డిమాండ్లను అణచివేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమన్నారు.గతంలో ఎమ్మెల్యేగా పనిచేసిన సుంకె రవిశంకర్ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేశారని, ప్రజల సమస్యలపై ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేవారని గుర్తు చేశారు.ఇప్పటికైనా ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు స్పందించి నారాయణపూర్ గ్రామ ప్రజల ముంపు గ్రామ డిమాండ్‌ను పరిష్కరించాలని



ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి గుంటి శంకర్, మాజీ ఎంపీటీసీ లింగయ్య, సోషల్ మీడియా కన్వీనర్ బత్తిని కమల్ గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కన్నం సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆగస్టు 24న రేపు ఆటోల బంద్: రాజన్న సిరిసిల్ల జిల్లా యూనియన్ ఉపాధ్యక్షుడు ఆటో ఉమర్

**- ఆటో కార్మికులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం నిలబెట్టుకోవాలి**

**- సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్.. తిప్పాపూర్ బస్టాండ్ వద్ద నిరసన ?ఉపాధిని దెబ్బతీసే చర్యలు మానాలి: ఆటో డ్రైవర్ల ఐక్య పోరాటానికి పిలుపు**

వేములవాడ / ప్రజాదివాస్ ఆగస్టు 23

కాంగ్రెస్ ప్రభుత్వం ఆటో కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే నిలబెట్టుకోవాలని డిఆర్టియు (ఐ=ఖ) ఆటో కార్మిక సంఘం డిమాండ్ చేసింది. సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వేముల మారయ్య పిలుపుమేరకు ఆగస్టు 24 సోమవారం నాడు నిర్వహించనున్న రాష్ట్రవ్యాప్త ఆటోల బంద్‌ను జయప్రదం చేయాలని రాజన్న సిరిసిల్ల జిల్లా ఆటో యూనియన్ ఉపాధ్యక్షుడు ఆటో ఉమర్ కోరారు. వేములవాడ మండల, డివిజన్ ఆటో కార్మికులందరూ ఐక్యంగా ఈ బంద్‌లో పాల్గొని సహకరించాలని విజ్ఞప్తి చేశారు.?అధికారంలోకి వచ్చాక ఆటో కార్మికులకు ఏడాదికి రూ. 12,000 ఆర్థిక సాయం అందిస్తామని, ప్రత్యేక ఆటో సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తామని ఇచ్చిన హామీలను ప్రభుత్వం విస్మరించిందని ఆరోపించారు. దీనికి తోడు ఆర్టీసీలో ఎలక్ట్రికల్ ఆటోలు నడిపిస్తామని ప్రకటనలు చేస్తూ ఆటో డ్రైవర్ల ఉపాధిని దెబ్బతీసేందుకు యత్నిస్తున్నారని మండిపడ్డారు. ఈ సమస్యలపై నిరసన తెలిపేందుకు




సోమవారం ఉదయం 10 గంటలకు వేములవాడ తిప్పాపూర్ బస్టాండ్ వద్ద నిరసన కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. ఆటో డ్రైవర్లంతా పెద్ద ఎత్తున తరలివచ్చి సమస్యల పరిష్కారం కోసం పోరాడాలని పిలుపునిచ్చారు.

# పోతుగల్ సీతారామ చంద్రస్వామి దేవాలయానికి వెండి కానుకలను విరాళం

**- దాతలను అభినందించిన గ్రామ సర్పంచ్ యాదమ్మ**

ముస్తాబాద్/ ఆగస్టు 23 ప్రజాదివాస్

రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం పోతుగల్ గ్రామంలోని శ్రీ సీతారామ చంద్ర స్వామి, శివకేశవ ఆలయంలో శ్రీ సీతారామచంద్ర స్వామి వారికి భక్తులు రూ. 5 లక్షల విలువగల వెండి కానుకలను సమర్పించారు. ?బాలయ్య గారి తన్నీరు భారతీయ రాజేశ్వరరావు, వారి కుమారుడు ప్రసాద్ రావు మరియు సరిత దంపతులు స్వామివారి సేవలో భాగస్వాములై, సుమారు 2 కేజీల బరువు కలిగిన వెండి తీర్థ పాత్రలు మరియు మంగళహారతి వెండి సెట్‌ను ఆలయ అర్చకులకు అందజేశారు.?ఈ సందర్భంగా పోతుగల్ గ్రామ సర్పంచ్ పెద్దిగారి యాదమ్మ శ్రీనివాస్ దాతల ఉదారతకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. స్వామివారికి భక్తిశ్రద్ధలతో కానుకలు సమర్పించిన దాతల కుటుంబానికి శ్రీ సీతారామచంద్ర స్వామివారి మరియు ఆంజనేయ స్వామివారి కృపాకటాక్షాలు ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షించారు. వారి కుటుంబం ఆయురారోగ్యాలతో, సకల ఐశ్వర్యాలతో ఉన్నత స్థానాల్లో వర్ధిల్లాలని దేవుడిని ప్రార్థించారు.?ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు మరియు భక్తులు పాల్గొని దాతలకు ధన్యవాదాలు తెలియజేశారు.



# జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో విజయవంతంగా బీపీ, షుగర్ మెడికల్ క్యాంప్

- 132వ నెల కార్యక్రమంలో ప్రజల నుంచి విశేష స్పందన
- ఆరోగ్యంపై అవగాహన పెంపొందించుకోవాలని ప్రముఖుల సూచన






ఆగస్టు 23 ప్రజాదివాస్

ప్రజల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత బీపీ, షుగర్ వైద్య శిబిరం విజయవంతంగా జరిగింది. జనవిజ్ఞాన వేదిక 132వ నెల కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన ఈ శిబిరానికి చక్రి విద్యానికేతన్ పాఠశాల కరస్పాండెంట్ ములుగు ప్రతాప్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై సేవా కార్యక్రమాలను అభినందించారు.కాప్రా సర్కిల్ చక్రిపురం లోని చక్రి విద్యానికేతన్ పాఠశాలలో ఆదివారం జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో 132 వ నెల ఉచిత వైద్య శిబిరం కార్యక్రమానికి ముఖ్య అతిథి హాజరైన ములుగు ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రజల ఆరోగ్య సంక్షేమం కోసం జనవిజ్ఞాన వేదిక నిరంతరం చేపడుతున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని అన్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఆరోగ్య అవగాహన కల్పిస్తూ ఉచిత వైద్య శిబిరాలను నిర్వహించడం సమాజానికి ఎంతో మేలు చేస్తోందని పేర్కొన్నారు. ప్రస్తుతం బీపీ, షుగర్ వంటి జీవనశైలి వ్యాధులు అన్ని వయసుల వారిలో పెరుగుతున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. సమతుల్య ఆహారం, నిత్య వ్యాయామం, ఆరోగ్యకరమైన జీవనశైలితో అనేక వ్యాధులను దూరం చేసుకోవచ్చని తెలిపారు. జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆనంద్ కుమార్ మాట్లాడుతూ.. ప్రజల ఆరోగ్య పరిరక్షణే జనవిజ్ఞాన వేదిక ప్రధాన లక్ష్యమని అన్నారు. వ్యాధులను ప్రారంభ దశలోనే గుర్తించి తగిన చికిత్స తీసుకోవడం ద్వారా తీవ్రమైన ఆరోగ్య సమస్యలను నివారించవచ్చని చెప్పారు. ప్రజలు ఆరోగ్యంపై నిర్లక్ష్యం చేయకుండా తరచూ వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.జెవివి రాష్ట్ర నాయకులు ఎం.శ్రీనివాస్, పి.నాగరాజు మాట్లాడుతూ.. సమాజంలో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడంతో పాటు ఆరోగ్యంపై అవగాహన కల్పించడం జనవిజ్ఞాన వేదిక ప్రధాన బాధ్యతగా భావిస్తోందన్నారు. జీవనశైలి మార్పుల కారణంగా పెరుగుతున్న బీపీ, షుగర్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక మేడ్చల్ జిల్లా అధ్యక్షులు తోట శ్రీనివాస్, కోశాధికారి జెన్నీ, నాయకులు సోమాయ్య చారి, నాగేశ్వరరావు, శేషగిరిరావు, నవీన్, వెంకయ్య,చిందం హరి, నాగేశ్వరరావు, వైద్యులు, స్వచ్ఛంద కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే ధ్యేయం చంద్రుగొండ పర్యటనలో పేర్కొన్న ఎమ్మెల్యే జారే

ఆగస్టు 23 ప్రజాదివాస్



చంద్రుగొండ మండల పరిధిలోని గుర్వాయిగూడెం, రావికంపాడు గ్రామాలలో అశ్వారావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ విస్తృతంగా పర్యటించారు. గుర్వాయిగూడెం గ్రామంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పూర్తి కాబడి నిర్వహించిన గృహప్రవేశ మహోత్సవంలో ఎమ్మెల్యే పాల్గొని లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి పేద కుటుంబానికి సొంతింటి కల నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యమని ఈ సందర్భంగా పేర్కొన్నారు.అనంతరం రావికంపాడు గ్రామంలో అత్యంత వైభవంగా నిర్వహించిన గ్రామ దేవతల బోనాల ఉత్సవాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇదే గ్రామానికి చెందిన పాయం మాధవి నూతన గృహప్రవేశ కార్యక్రమానికి హాజరై కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు అందించారు. పర్యటనలో భాగంగా ఇటీవల హైదరాబాద్ ఎన్ఐఎంఎస్ హాస్పిటల్‌లో చికిత్స పొంది నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న రామిశెట్టి నరసింహస్వామిని, అలాగే చికిత్స పొంది ఇంటి వద్ద విశ్రాంతి పొందుతున్న షేక్ అమీర్ ని వారి నివాసాలకు వెళ్లి పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితిని స్వయంగా అడిగి తెలుసుకుని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ ధైర్యం చెప్పారు. అలాగే ఇటీవల కాంగ్రెస్ పార్టీ గ్రామ సేవాదళ్ అధ్యక్షులు రేఖం నరేష్ మాతృమూర్తి దివంగత రేఖాం కాంతమ్మ మృతి చెందిన సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి తన గాఢ సానుభూతిని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి, సంక్షేమానికి తమ ప్రభుత్వం ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని, ప్రజల సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.
13

# జిల్లా కేంద్రాల్లోనే 90 శాతం వైద్య చికిత్సలు

- ప్రజారోగ్య వ్యవస్థలను బలోపేతం చేస్తున్నాం
- ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజల్లో పెరుగుతున్న ఆదరణ
- మంత్రి దామోదర్ రాజనర్సింహ

ఆగస్టు 23 ప్రజాదివాస్

జిల్లా కేంద్రాల్లోనే 90 శాతం వైద్య చికిత్సలు అందుబాటులో ఉండేలా ప్రభుత్వ ఆసుపత్రులను, ప్రజారోగ్య వ్యవస్థలను బలోపేతం చేస్తున్నామని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందుతున్న మెరుగైన వైద్య సేవలకు ప్రజల్లో ఆదరణ పెరుగుతోందన్నారు.సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ పట్టణంలో ఆధునికంగా ఏర్పాటు చేసిన బాలాజీ అనురాధ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ను మంత్రి దామోదర్ రాజనర్సింహ స్థానిక ఎంపీ సురేష్ షెట్కర్, ఎమ్మెల్యే డా. సంజీవరెడ్డితో కలిసి ప్రారంభించారు.అనంతరం ఆసుపత్రిలోని వివిధ విభాగాలను మంత్రి పరిశీలించారు. నారాయణఖేడ్ ప్రాంత ప్రజల వైద్య అవసరాలను దృష్టిలో పెట్టుకుని సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని ఏర్పాటు చేసిన నిర్వాహకులను అభినందించారు.తెలంగాణ ప్రభుత్వం విద్య, వైద్య రంగాల అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి తెలిపారు. ప్రజలకు స్థానికంగానే నాణ్యమైన వైద్య సేవలు అందేలా వైద్య మౌలిక వసతులను అభివృద్ధి చేస్తున్నామని పేర్కొన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన సేవలు అందించడంతో ప్రజల్లో నమ్మకం, ఆదరణ మరింత పెరుగుతోందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ హరిణి, ఆసుపత్రి నిర్వాహకులు డాక్టర్ పట్లోళ్ల అనురాగ్ రెడ్డి, డాక్టర్ కే.




శ్రీధర్, స్థానిక ప్రజాప్రతినిధులు, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దళితులంతా కాంగ్రెస్ పార్టీ వైపే ఉన్నారు: తప్పెట శంకర్

- గజ్వేల్‌లో కాంగ్రెస్ ఎస్సీ డిపార్ట్‌మెంట్ నియోజకవర్గ స్థాయి సమీక్ష సమావేశం

ఆగస్టు 23 ప్రజాదివాస్



రాష్ట్రంలో మళ్లీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని, దళితులకు అండగా నిలిచేది కాంగ్రెస్ పార్టీయేనని జిల్లా కాంగ్రెస్ ఎస్సీ డిపార్ట్‌మెంట్ చైర్మన్ తప్పెట శంకర్ అన్నారు. గజ్వేల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయాల్సిన బాధ్యత ప్రతి నాయకుడు, కార్యకర్తపై ఉందన్నారు.కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎస్సీ డిపార్ట్‌మెంట్ చైర్మన్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆదేశాల మేరకు గజ్వేల్‌లోని కొలభిరామ్ గార్డెన్‌లో ఆదివారం నియోజకవర్గ స్థాయి ఎస్సీ డిపార్ట్‌మెంట్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడిన నాయకులు ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా నియోజకవర్గంలోని నాలుగు మండలాల ఎస్సీ డిపార్ట్‌మెంట్ చైర్మన్‌లతో పాటు జిల్లా అధికార ప్రతినిధిగా ముంద్రాతి రవి, జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఆకారం శ్రీను, కొండపాక మండలానికి కరుణాకర్, ములుగుకు రాజు, వర్గల్‌కు మెట్టు సాయి, మార్కుక్‌కు ప్రభుదాస్‌లకు అనుమతి పత్రాలను జిల్లా చైర్మన్ తప్పెట శంకర్ ఆధ్వర్యంలో, టీపీసీసీ ఎస్సీ డిపార్ట్‌మెంట్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొమ్ము విజయ్‌కుమార్, సీనియర్ నాయకుల సమక్షంలో అందజేశారు.కార్యక్రమంలో గజ్వేల్ ఆత్మకమిటీ చైర్మన్ మల్లారెడ్డి, ములుగు మండల అధ్యక్షుడు శ్రీవాస్ గుప్త, అనిల్‌రెడ్డి, బంగారు రెడ్డి, ప్రవీణ్ సేటు, జానీతో పాటు నియోజకవర్గంలోని వివిధ మండలాల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధితో వేములవాడ అర్బన్ టీమ్ ఆత్మీయ కలయిక



ఆగస్టు 23 ప్రజాదివాస్

రాజన్న సిరిసిల్ల జిల్లా కార్యశాల సందర్భంగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ చెన్నమనేని వికాస్ రావును వేములవాడ అర్బన్ బీజేపీ బృందం ఆత్మీయంగా కలిసింది. ఈ సందర్భంగా పార్టీ బలోపేతం, ప్రాంతీయ ప్రజా సమస్యల పరిష్కారం మరియు రాబోయే పార్టీ కార్యక్రమాల కార్యాచరణపై నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆయన సమగ్రంగా చర్చించారు. వేములవాడ అర్బన్ పరిధిలో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు క్రమశిక్షణతో ముందుకు సాగాలని నాయకులకు దిశానిర్దేశం చేశారు.

## భీమేశ్వర స్వామి ఆలయంలో భక్తుల రద్దీ.. 1 గంట వరకు 27,480 మంది దర్శనం

- వేములవాడ భీమేశ్వరునికి వేలల్లో కోడె మొక్కులు, ప్రత్యేక పూజలు




వేములవాడ / ప్రజాదివాస్ ఆగస్టు 23

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో భక్తుల సందడి నెలకొంది. ఉదయం నుండి మధ్యాహ్నం 1 గంట వరకు మొత్తం 27,480 మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారని ఆలయ పబ్లిక్ రిలేషన్స్ అధికారి (పీఆర్ఓ) పెరిక శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా స్వామివారికి పలు ప్రత్యేక సేవలు నిర్వహించగా.. 1,730 కోడె మొక్కులు చెల్లించుకోగా, 41 శివ కళ్యాణాలు, 31 అన్నపూజలు మరియు 120 మహా రుద్రాభిషేకాలు జరిగాయని వెల్లడించారు.

## జయవరంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో పాలకవర్గానికి ఘన సత్కారం

- ముదిరాజ్ సంక్షేమానికి అహర్నిశలు శ్రమిస్తా: సర్పంచ్ ఎండ్రియాల ప్రసాద్ ప్రజల ఆశీస్సులతో గ్రామాభివృద్ధి దిశగా ముందుకు: జయవరం సర్పంచ్

వేములవాడ / ప్రజాదివాస్ ఆగస్టు 23:



వేములవాడ రూరల్ మండలంలోని జయవరం గ్రామంలో గ్రామ పంచాయతీ పాలకవర్గానికి గ్రామ ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఘన సత్కార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘం నాయకులు మాట్లాడుతూ గ్రామాభివృద్ధికి కృషి చేస్తున్న సర్పంచ్ ఎండ్రియాల ప్రసాద్‌తో పాటు పాలకవర్గ సభ్యులను అభినందించారు. గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించాలని ఆకాంక్షించారు.అనంతరం సర్పంచ్ ఎండ్రియాల ప్రసాద్ మాట్లాడుతూ, ముదిరాజ్ కులస్తుల సంక్షేమానికి రాబోయే రోజుల్లో మరింత కృషి చేస్తానని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. గ్రామాభివృద్ధే తన ప్రధాన ధ్యేయమని, ప్రజల సహకారంతో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, ముదిరాజ్ సంఘం నాయకులు, కులస్తులు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ధన్వల్కర్ సుధాకర్ గారి ఏడాది మాసికానికి ఘన నివాళులు

ఆగస్టు 23 ప్రజాదివాస్



వాంకిడి మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు, డాక్టర్ ధన్వల్కర్ సుధాకర్ ఏడాది మాసికం సందర్భంగా వాంకిడి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గురునులే మెంగాజీ హాజరై సుధాకర్ గారి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీకి ధన్వల్కర్ సుధాకర్ గారు చేసిన సేవలు చిరస్మరణీయమని, పార్టీ బలోపేతానికి ఆయన అందించిన కృషి ఎప్పటికీ గుర్తుండిపోతుందని అన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు గురునులే నారాయణ, మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు సెల్వట్కర్ పెంట్టు, కడప మారుతి, సామల రమేష్, ప్రధాన కార్యదర్శి సెండే హనుమంతు, కార్యదర్శులు వడ్లూరి లింగమూర్తి, ఉప్రే ధర్మాజీ, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు చునర్కర్ శివాజీ, మండోకర్ మల్లయ్య, మండకర్ ధధాజీ, షేక్ అజ్మొద్దీన్ తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని సుధాకర్ గారికి నివాళులు అర్పించారు.

# గంజాయి డ్రగ్స్ వంటి మాదక ద్రవ్యాలకు సమాజంలో చోటు లేదు

## విజయవాడ రూరల్ డీసీపీ శ్రీ బి. లక్ష్మీనారాయణ ఐపీఎస్

ఆగస్టు 23 ప్రజాదివాస్

నందిగామ పోలీసుల ఆధ్వర్యంలో ఈగల్ ఛాలెంజ్ కార్యక్రమం నందిగామ పోలీసుల ఆధ్వర్యంలో నందిగామ పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి డ్రగ్స్ మరియు ఇతర మాదక ద్రవ్యాల వినియోగం విక్రయాలకు వ్యతిరేకంగా ప్రజల్లో అవగాహన కల్పించే ఉద్దేశంతో ఈగల్ ఛాలెంజ్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విజయవాడ రూరల్ డీసీపీ శ్రీ బి లక్ష్మీనారాయణ ఐపీఎస్ హాజరై ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ మాదక ద్రవ్యాల వినియోగం యువత భవిష్యత్తును నాశనం చేయడమే కాకుండా కుటుంబ వ్యవస్థను సామాజిక శాంతిభద్రతలను తీవ్రంగా ప్రభావితం చేస్తుందని తెలిపారు ముఖ్యంగా యువత గంజాయి డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తనపై నిరంతరం దృష్టి సారించాలని సూచించారు మాదక ద్రవ్యాల రహిత సమాజం మనందరి బాధ్యత అని పేర్కొంటూ డ్రగ్స్‌కు వ్యతిరేకంగా పోలీసులు మాత్రమే కాకుండా ప్రతి పౌరుడు బాధ్యతగా వ్యవహరించాలని డీసీపీ పిలుపునిచ్చారు తమ పరిసర ప్రాంతాల్లో గంజాయి లేదా ఇతర




మాదక ద్రవ్యాలను వినియోగించే వ్యక్తులు విక్రయించే వ్యక్తులు సరఫరా చేసే వ్యక్తుల గురించి సమాచారం పోలీసులకు అందించాలని కోరారు సమాచారం అందించే వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని తెలిపారు ఈ సందర్భంగా డీసీపీ ప్రజలకు ప్రత్యేకంగా ఓపెన్ ఛాలెంజ్ ప్రకటిస్తూ డ్రగ్స్ వినియోగించే వారి గురించి సమాచారం అందించిన వారికి రూ. 1,500/- నగదు బహుమతి అలాగే డ్రగ్స్/మాదక ద్రవ్యాలను విక్రయించే వారి గురించి సమాచారం అందించిన వారికి రూ. 5,000/- నగదు బహుమతి అందజేయబడుతుందని తెలిపారు మాదక ద్రవ్యాల అక్రమ రవాణా విక్రయాలు మరియు వినియోగంపై సమాచారం ఉన్న ప్రతి ఒక్కరూ ధైర్యంగా పోలీసులకు తెలియజేయాలని సమాజాన్ని డ్రగ్స్ మహమ్మారి నుండి కాపాడేందుకు ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు అనంతరం నందిగామ టౌన్ సీఐ శ్రీ పి శ్రీను మాట్లాడుతూ నందిగామ పట్టణం మరియు పరిసర ప్రాంతాల్లో గంజాయి డ్రగ్స్ వంటి మాదక ద్రవ్యాల వినియోగం విక్రయాలను అరికట్టేందుకు పోలీసులు నిరంతరం ప్రత్యేక నిఘా కొనసాగిస్తున్నారని తెలిపారు యువతను మాదక ద్రవ్యాల వైపు ఆకర్షించే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని డ్రగ్స్‌కు దూరంగా ఉండేలా విద్యార్థులు యువతలో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు తల్లిదండ్రులు విద్యాసంస్థలు ప్రజలు పోలీసులకు సహకరించి మాదక ద్రవ్యాల నిర్మూలనలో భాగస్వాములు కావాలని కోరారు ఈ కార్యక్రమంలో నందిగామ టౌన్ ఎస్సై శ్రీ కె . సూర్యవంశీ నందిగామ పోలీస్ స్టేషన్ సిబ్బంది నందిగామ గ్రామ ప్రజలు మరియు ఇతరులు పాల్గొన్నారు డ్రగ్స్‌కు నో చెప్పండి యువత భవిష్యత్తును కాపాడండి మాదక ద్రవ్యాల రహిత సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి అనే సందేశంతో కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది

# ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానం స్లాబు పనులకు శ్రీకారం

ఆగస్టు 23 ప్రజాదివాస్



వాంకిడి: మండల కేంద్రంలోని లక్ష్మీనగర్ కాలనీలో నిర్మాణంలో ఉన్న శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానం స్లాబు పనులకు ఆదివారం శ్రీకారం చుట్టారు. వాంకిడి సర్పంచ్ చూనార్కర్ సతీష్, ఉప సర్పంచ్ దీపక్ ముండే కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ సతీష్ మాట్లాడుతూ ఆలయ నిర్మాణ పనులు త్వరగా పూర్తై భక్తులకు అందుబాటులోకి రావాలని ఆకాంక్షించారు. ఆలయ నిర్మాణానికి సహకరిస్తున్న దాతలు, కాలనీ ప్రజలను అభినందించారు. దేవస్థానం అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సమన్వయకర్త దుర్వ సునీల్, మాజీ సర్పంచ్ బండె తుకారాం, యువ నాయకుడు జాడే తిరుపతి, డైలీ క్రికెట్ యూత్ సభ్యులు, ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక ప్రజలు, భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# ఆర్మూర్ పట్టణంలో జెండా పండుగ ముగింపు వేడుక కార్యక్రమంలో పాల్గొన్న పొద్దుటూరి వినయ్ రెడ్డి



ఆగస్టు 23 ప్రజాదివాస్

ఆర్మూర్ పట్టణంలో జెండా పండుగ ముగింపు వేడుక కార్యక్రమంలో పాల్గొన్న ఆర్మూర్ నియోజక వర్గ కాంగ్రెస పార్టీ ఇన్చార్జి ప్రొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి మరియు వారి తో పాటు పాల్గొన్న ఆర్మూర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు మరియు ఏఎంసీ చైర్మన్ సాయిబాబా గౌడ్ , నిజామాబాద్ డిసిసి సెక్రెటరీ సాయినాథ్ గౌడ్ ఆర్మూరు మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు శాంతి , కౌన్సిలర్లు నవీన్, ప్రసాద్ గంగోలి తాటి హనుమాన్లు కాంగ్రెస్ నాయకులు శాంతి , ఆర్మూరు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నాగరాజు, మాక్లూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు దయాకర్ రావు, కాంగ్రెస్ నాయకులు నూతల నారాయణరెడ్డి , చిట్టి రెడ్డి దేగాం శ్రీనివాస్ గౌడ్ , ఏలియా రెడ్డి ,గంగాధర్ గౌడ్ , రాము, వెంకటగిరి, పివిఆర్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్మూర్ లో బాలాజీ జండా జాతర

**- ఈ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఈరవత్రి రాజశేఖర్**

ఆగస్టు 23 ప్రజాదివాస్



ఈరోజు ఆదివారం శ్రీ బాలాజీ జండా జాతరలో భాగంగా శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని ఈ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఈరవత్రి రాజశేఖర్ దర్శించుకున్నారు. శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి వారి దయతో ఆర్మూర్ నియోజకవర్గ ప్రజలందరూ బాగుండాలని స్వామివారిని వేడుకున్నారు. ప్రజలందరికీ శ్రీ బాలాజీ జండా జాతర శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయనను సర్వ సమాజ్ అధ్యక్షులు కొట్టాల సుమన్ కార్యవర్గం సభ్యులతో కలిసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఈ ఆర్ ఫౌండేషన్ సభ్యులు అర్గుల్ సురేష్, నూకల శేఖర్, మరియు (నమస్తే ఇందుర్ ) గటడి అరుణ్, కేవీ రమణ, వినోద్, దినేష్, బ్యాంకు నవీన్, నారా గౌడ్, విట్టోబ, శేఖర్, కర్తన్ నవీన్, గంగ మోహన్, తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో తెలంగాణ ఉద్యమకారుడు మృతి

ఆగస్టు 23 ప్రజాదివాస్



ఆత్మకూరు మండలంలోని నీరుకు ళ్ళ గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మానగాని రాజు 42 ఆదివారం రోజున అనారోగ్యంతో మృతి చెందాడని కుటుంబ సభ్యులు తెలిపారు నిరుపేద బీసీ కుటుంబంలో జన్మించిన రాజు తెలంగాణ ఉద్యమంలో 2001 నుండి చురుగ్గా పాల్గొన్నారు కానీ తెలంగాణ ప్రభుత్వంలో ప్రభుత్వం నుండి అతనికి ఎలాంటి పథకాలు చెందలేదని తెలంగాణ ఉద్యమంలో మండల స్థాయిలోమొదటి నుండి తెలంగాణ వచ్చేవరకు జరిగిన ప్రతి ఉద్యమంలో పాల్గొన్నారు అని అతని సన్నిహితులు తెలిపారు మృతునికి ఇద్దరు కుమార్తెలు ఉన్నారు నిరుపేద బీసీ కుటుంబానికి చెందిన తెలంగాణ ఉద్యమ కారుని కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకొని ఆర్థిక సాయం అందించాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా నాయకులు ఇరుసడ్ల సదానందం ఆత్మకూరు మండల అధ్యక్షుడు ఎండి బాబుమియా ఒక ప్రకటన తెలిపారు రాజు మృతితో నీరుకుల్లా గ్రామంలో విషాద ఛాయలు ఆలుముకున్నాయి అతని అంతిమ క్రియల్లో పలువురు బిఆర్ఎస్ నాయకులు తెలంగాణ ఉద్యమకారులు పాల్గొన్నారు.

# పలు కార్యక్రమాలకు హాజరైన డీసీసీ అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి

ఆగస్టు 23 ప్రజాదివాస్



టీచర్స్ కాలనీలో ఆర్‌టీవీ స్టూడియో ప్రారంభం నగరంలోని 42వ డివిజన్ టీచర్స్ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్‌టీవీ స్టూడియోను ఓనర్ రజనీ తన కుటుంబ సభ్యులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ఆర్కే గార్డెన్స్‌లో వివాహ వేడుకకు హాజరు హనుమకొండ జిల్లా ఆత్మకూరు గ్రామానికి చెందిన వెంగళదాసు హరిశంకర్ కుమారుని వివాహ వేడుక ఊరుగొండలోని ఆర్కే గార్డెన్స్‌లో జరిగింది. ఈ వివాహానికి హాజరై, నూతన వధూవరులను ఆశీర్వదించారు. గుంటూరుపల్లిలో వైభవంగా పోచమ్మ బోనాలు వరంగల్ జిల్లా సంగెం మండలం గుంటూరుపల్లి గ్రామంలో శ్రీ పోచమ్మ తల్లి బోనాల ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగాయి. ఈ బోనాల పండుగ కార్యక్రమాలకు హాజరై అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. సీనియర్ నాయకులు గన్ను వెంకటేశ్వర్లు కుటుంబానికి పరామర్శ దామెర మండలం పుల్కుర్తి గ్రామ మాజీ సర్పంచ్, సీనియర్ నాయకులు, హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యవర్గ సభ్యులు గన్ను వెంకటేశ్వర్లు మాతృమూర్తి కీర్తిశేషులు గన్ను పద్మావతి ఇటీవల మరణించారు. ఆదివారం పుల్కుర్తిలోని వారి గృహానికి వెళ్ళి, పద్మావతి చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# బోనమెత్తిన అంబేద్కర్ నగర్.....

ఆగస్టు 23 ప్రజాదివాస్



అంబేద్కర్ నగర్, బాలాజీ నగర్ పరిసర ప్రాంతాలు ఆధ్యాత్మిక శోభతో పులకించిపోయాయి. మేడ్చల్ జిల్లా కీసర సర్కిల్ పరిధిలోని బాలాజీ నగర్,అంబేద్కర్ నగర్‌లో ఆదివారం శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి బోనాల జాతర మహోత్సవాన్ని పురస్కరించుకుని భక్తులు భక్తిశ్రద్ధలతో బోనమెత్తారు. ఉదయం నుంచే స్థానిక మహిళలు, యువతులు సాంప్రదాయ దుస్తులు ధరించి, తలపైన మంగళ హారతులు, కుండలలో నైవేద్యాలతో ఆలయానికి ఊరేగింపుగా తరలివచ్చారు. పోతురాజుల విన్యాసాలు, డప్పు చప్పుళ్లు, తీన్‌మార్ మోతలతో బాలాజీ నగర్ వీధులన్నీ మారుమోగాయి. అమ్మవారికి భక్తులు నైవేద్యాలు, పట్టువస్త్రాలు సమర్పించి తమ మొక్కులు తీర్చుకున్నారు. కాలనీ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని, ఎలాంటి చీడపీడలు రాకుండా కాపాడాలని అమ్మవారిని వేడుకున్నట్లు భక్తులు తెలిపారు. ఈ వేడుకల్లో స్థానిక నాయకులు, కాలనీ కమిటీ సభ్యులు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని, ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లను పర్యవేక్షించారు.

# తాజ్‌పూర్‌లో ఘనంగా బోనాల పండుగ

ఆగస్టు 23 ప్రజాదివాస్
యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం తాజ్‌పూర్ గ్రామంలో బోనాల పండుగను గ్రామస్థులు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ ర్యాకల సంతోష శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. డప్పు చప్పుళ్లు, శివశక్తుల శిగలతో పండుగ వాతావరణం నెలకొంది. మహిళలు సాంప్రదాయబద్ధంగా బోనాలను అలంకరించుకుని, తలపై బోనాలతో ఊరేగింపుగా గ్రామంలోని గ్రామదేవతల ఆలయాల వద్దకు చేరుకున్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవార్లకు బోనాలు సమర్పించారు. గ్రామదేవతల ఆశీస్సులతో గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని, గ్రామంలో ఎలాంటి కష్టాలు, అనారోగ్యాలు లేకుండా ప్రశాంత వాతావరణం నెలకొనాలని భక్తులు కోరుకున్నారు. ఈ



సందర్భంగా గ్రామ సర్పంచ్ ర్యాకల సంతోష శ్రీనివాస్ మాట్లాడుతూ.. బోనాల పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. గ్రామదేవతలను భక్తిశ్రద్ధలతో కొలుచుకోవడం ఆనవాయితీగా వస్తోందని, ప్రతి ఏటా గ్రామంలో బోనాల పండుగను ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. గ్రామ ప్రజలంతా ఐకమత్యంతో పండుగలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని, గ్రామం మరింత అభివృద్ధి చెందాలని అమ్మవార్లను ప్రార్థించినట్లు సర్పంచ్ తెలిపారు. అనంతరం గ్రామదేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించి, మొక్కులు చెల్లించుకున్నారు. డప్పు చప్పుళ్లు, శివశక్తుల నృత్యాలతో తాజ్‌పూర్ గ్రామంలో పండుగ సందడి నెలకొంది. భక్తిశ్రద్ధలతో సాగిన బోనాల వేడుకలు గ్రామస్థులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, మహిళలు, యువత, పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొని బోనాల పండుగను విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ వరిగంటి కృష్ణ, వార్డు సభ్యులు పల్లెపాటి కృష్ణ, ఎస్కే గాలిబి యాకుబ్, బొమ్మరపు రామకృష్ణ, బొమ్మారపు లక్ష్మీ బాలరాజు, బిట్కూరు మహేష్, వరిగంటి మానస నాగరాజు, ఎస్కేహైమద్ మరియు గ్రామా ప్రజలు పాల్గొన్నారు.

# హైదర్ నగర్ లో హెచ్ఎమ్‌డీఏ స్థలం వేలాన్ని నిరసిస్తూ భారీ ధర్నా

– ధర్నా కార్యక్రమం లో పాల్గొన్న ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి అలానే రవికుమార్ యాదవ్

ఆగస్టు 23 ప్రజాదివాస్
హైదర్ నగర్ లోని మిత్రహిల్స్ కాలనీలో ఉన్న హెచ్ఎమ్‌డీఏ కి చెందిన 2000 గజాల స్థలాన్ని వేలం వేయడాన్ని తక్షణమే నిలిపివేసి, అక్కడ స్థానిక ప్రజలు మరియు పిల్లల కోసం పార్కును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ కాలనీవాసులు, స్థానిక నాయకులతో కలిసి భారీ ఎత్తున ధర్నా కార్యక్రమం నిర్వహించారు, ఈ నిరసన కార్యక్రమానికి చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి , బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి మరియు శేరిలింగంపల్లి నియోజకవర్గ ఇన్-ఛార్జ్ రవికుమార్ యాదవ్ గారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు, ధర్నా సందర్భంగా నాయకులు మరియు కాలనీవాసులు పార్కు కోసం కేటాయించిన భూమిపై పడుకొని వినూత్న రీతిలో తమ నిరసనను వ్యక్తం చేశారు. “మమ్మల్ని ఇక్కడ బొంద పెట్టాకే ఈ స్థలాన్ని వేలం వేయాలి” అని హెచ్ఎమ్‌డీఏ అధికారుల వైఖరిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2002 కేటాయింపులు : సర్వే నంబర్ 65 లో ఉన్న 1 ఎకరం 27 గుంటల భూమిని 2002లోనే అప్పటి హుడా (ప్రస్తుత హెచ్ఎమ్‌డిఏ) పార్కు మరియు ప్రజా ప్రయోజనాల కోసం కేటాయించి ఫెన్సింగ్ వేసింది. ఆక్రమణలు - కాంక్రీట్ జంగల్: కాలక్రమేణా అందులో 1 ఎకరానికి పైగా భూమి ఆక్రమణలకు గురై కాంక్రీట్ జంగల్ గా మారిపోయింది. మిగిలిన కొద్దిపాటి 2000 గజాల స్థలాన్ని కూడా ప్రభుత్వం వేలం వేయడానికి సిద్ధపడటం దారుణమని మండిపడ్డారు. తక్షణమే హెచ్ఎమ్‌డీఏ ఈ వేలం ప్రక్రియను రద్దు చేయాలని, మిగిలిన స్థలంలో స్థానిక పిల్లల ఆటపాటల కోసం, కాలనీవాసుల ఆహ్లాదం



కోసం పార్కును అభివృద్ధి చేయాలని స్పష్టం చేశారు. లేనిపక్షంలో పోరాటాన్ని మరిన్ని రూపాల్లో ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ ధర్నా కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, డివిజన్ నాయకులు, పదాధికారులు, వివిధ మోర్చల నాయకులు, పదాధికారులు, కార్యకర్తలు మరియు మిత్ర హిల్స్ కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

# అశ్వారావుపేటలో ఘనంగా వంగవీటి మోహనరంగా విగ్రహ ఆవిష్కరణ

– సామాజిక న్యాయం సమానత్వం ఐకమత్యమే సమాజ అభివృద్ధికి బాటలు వేస్తుంది ఎమ్మెల్యే జారే

ఆగస్టు 23 ప్రజాదివాస్
అశ్వారావుపేట నియోజకవర్గ కేంద్రంలో మండల కాపు సామాజిక వర్గాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రముఖ ప్రజానాయకుడు వంగవీటి మోహనరంగా విగ్రహాన్ని అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ముఖ్యఅతిథిగా పాల్గొని ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో అన్ని సామాజిక వర్గాల మధ్య ఐకమత్యం, సోదరభావం, పరస్పర గౌరవం, సామాజిక న్యాయం, సమానత్వం వంటి అంశాలపై ఎమ్మెల్యే జారే ఆదినారాయణ విస్తృతంగా ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి వంగవీటి మోహనరంగా కుమారుడు వంగవీటి రాధాకృష్ణ ప్రత్యేక అతిథిగా హాజరయ్యారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పసుపులేటి వీరబాబు, యడవల్లి కృష్ణ, కరాటం రాంబాబు విశిష్ట అతిథులుగా పాల్గొన్నారు. పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కాపు సామాజిక వర్గాల నాయకులు, యువత, రంగా అభిమానులు, వివిధ సామాజిక వర్గాల ప్రతినిధులు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారే ఆదినారాయణ మాట్లాడుతూ వంగవీటి మోహనరంగా ప్రజల కోసం నిలబడిన నాయకుడిగా ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని అన్నారు. పేదలు, బడుగు, బలహీన వర్గాలు సామాన్య ప్రజల సమస్యలపై ఆయన పోరాటం చేశారని ప్రజల పట్ల ఆయనకు ఉన్న నిబద్ధతను నేటి తరం గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. సమాజంలో ప్రతి కులానికి ప్రతి వర్గానికి సముచిత గౌరవం, సమాన అవకాశాలు లభించడమే నిజమైన సామాజిక న్యాయమని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. కులాలు, మతాలు, ప్రాంతాలు వేరైనా మనమంతా ఒకే సమాజంలో జీవిస్తున్న సోదరులమని పరస్పరం గౌరవించుకుంటూ ముందుకు సాగినప్పుడే నియోజకవర్గం, రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఎవరినీ తక్కువగా చూడకుండా ఏ సామాజిక వర్గాన్నీ విస్మరించకుండా ప్రతి ఒక్కరినీ సమానంగా గౌరవించుకోవాలని పిలుపునిచ్చారు. అణగారిన వర్గాలకు అండగా నిలవడం పేదల సంక్షేమం కోసం పనిచేయడం, వెనుకబడిన వర్గాలకు అవకాశాలు కల్పించడం ప్రజాప్రతినిధుల బాధ్యత మాత్రమే కాకుండా సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని



పేర్కొన్నారు.

**బీసీల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది**

బీసీలకు రాజకీయ, సామాజిక, విద్య, ఉద్యోగ రంగాల్లో మరిన్ని అవకాశాలు కల్పించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను ఎమ్మెల్యే జారే ఆదినారాయణ వివరించారు. బీసీలకు తగిన రాజకీయ ప్రాతినిధ్యం, రిజర్వేషన్ల సాధనతో పాటు సామాజికంగా, ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు ప్రత్యేకంగా కృషి చేస్తున్నామని తెలిపారు. బీసీల అభివృద్ధి కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసే దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతున్న విషయాన్ని కూడా ఎమ్మెల్యే వివరించారు. బీసీ వర్గాలకు చెందిన యువతకు విద్య, ఉద్యోగ, స్వయం ఉపాధి అవకాశాలు మరింత విస్తరించాల్సిన అవసరం ఉందన్నారు. సమాజంలోని వెనుకబడిన వర్గాలకు అభివృద్ధి ఫలాలు సమానంగా అందినప్పుడే నిజమైన సామాజిక న్యాయం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. కాపు సామాజిక వర్గం మాత్రమే కాకుండా అన్ని సామాజిక వర్గాల ప్రజలు ఐక్యంగా ముందుకు సాగాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఒకరి విజయాన్ని మరొకరు అభినందిస్తూ ఒకరి కష్టాల్లో మరొకరు అండగా నిలవాలని అన్నారు. కులాల మధ్య చిచ్చు పెట్టే విధానాలకు దూరంగా ఉండి అన్ని వర్గాల మధ్య సోదరభావాన్ని పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అశ్వారావుపేట నియోజకవర్గం భిన్న సామాజిక వర్గాలు, భిన్న సంస్కృతులు, సంప్రదాయాలతో కూడిన ప్రాంతమని ఇక్కడి ప్రజల మధ్య ఉన్న ఐక్యత, ఆత్మీయత నియోజకవర్గానికి ప్రత్యేక గుర్తింపును తీసుకొస్తుందని అన్నారు. మనమంతా ఒక్కటే మన నియోజకవర్గ అభివృద్ధే మనందరి లక్ష్యం అనే భావనతో ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ప్రజల మధ్య విభేదాలు సృష్టించడం ద్వారా ఎవరికీ ప్రయోజనం ఉండదని ఐకమత్యంతో సమస్యలను పరిష్కరించుకుంటూ అభివృద్ధి వైపు అడుగులు వేయాలని సూచించారు. అన్ని కులాలు, అన్ని వర్గాల ప్రజల ఆత్మగౌరవాన్ని కాపాడుతూ ప్రతి ఒక్కరి హక్కులను గౌరవిస్తూ ముందుకు వెళ్లడమే తన లక్ష్యమని తెలిపారు. వంగవీటి మోహనరంగా విగ్రహాన్ని అశ్వారావుపేటలో ఏర్పాటు చేయడం ద్వారా ఆయన సేవలను పోరాట స్ఫూర్తిని భవిష్యత్ తరాలకు పరిచయం చేసే అవకాశం ఏర్పడిందని ఎమ్మెల్యే అన్నారు. రంగా ఆశయాలను స్మరించుకోవడంతో పాటు పేదలు సామాన్యులు బలహీన వర్గాల కోసం పనిచేయాలనే స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం సామాజిక ఐక్యతకు ప్రతీకగా నిలిచిందని అన్ని వర్గాల ప్రజలు పరస్పర గౌరవంతో సోదరభావంతో కలిసి పనిచేస్తే అశ్వారావుపేట నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లవచ్చని ఎమ్మెల్యే జారే ఆదినారాయణ పేర్కొన్నారు.

# రైతు సంక్షేమమే కాంగ్రెస్ సర్కార్ లక్ష్యం

– కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కడపల్ల కృష్ణా రెడ్డి
– పంచాయతీ రాజ్ సంఘటన్ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు కడపల్ల నర్సింహ్మా రెడ్డి



ఆగస్టు 23 ప్రజాదివాస్
రైతు సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని ములుగు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కడపల్ల కృష్ణా రెడ్డి, పంచాయతీ రాజ్ సంఘటన్ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు కడపల్ల నర్సింహ్మా రెడ్డి తెలిపారు. ఆదివారం మండల కేంద్రమైన ములుగులో సీనియర్ నాయకుడు కడపల్ల నరేందర్ రెడ్డి జన్మదిన వేడుకల్లో యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు జగదీశ్వర్ రెడ్డి,గ్రామ కమిటీ అధ్యక్షుడు మంద వెంకటేష్ సీనియర్ నాయకులు తీగుళ్ల కుమార్,శివా రెడ్డి, మహిపాల్ రెడ్డి,శ్రేణులతో కలిసి వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో నెలకొన్న వర్షాభావ పరిస్తితులు,ఎలినినో ప్రభావం గూర్చి వ్యవసాయ శాఖ అధికారులతో నిత్యం పలు రకాల సమావేశాలు నిర్వహిస్తూ రైతులకు ప్రభుత్వం సూచనలు చేస్తుందన్నారు. అధిక నీరు అవసరమగు వరి పంట వంటి పంటలను వదిలి బిందు సేద్యం వైపు రైతన్నలు మొగ్గు చూపాలని కోరారు. అదేవిధంగా నీటి కొరత తట్టుకునే పంటలను సాగు చేసేందుకు అవసరమైన డ్రిప్,ఇంకుడు గుంతలు, ఫామ్ పాండ్ ఏర్పాటులకు ప్రభుత్వం రాయితీలకు అందిస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరక్టర్ లు కుతాడి శ్రీనివాస్,వాజీద్, ఇందిరమ్మ కమిటీ సభ్యుడు సత్తిరెడ్డి,నాయకుడు లక్డబోయిన రమేష్,మణిపవన్ రెడ్డి, సాయి భరత్ రెడ్డి,లక్ష్మా రెడ్డి,సత్యనారాణ,ముత్యాలు, తిరుపతి రెడ్డి,రాజు తో పాటు తదితరులున్నారు.

# టీఆర్‌పీలో చేరికల జోష్.. పెరుగుతున్న ప్రజల మద్దతు

– హైదరాబాద్ లొ ప్రకాశ్‌నగర్, వారసిగూడ నుంచి కాంగ్రెస్ నాయకుల చేరిక

ఆగస్టు 23 ప్రజాదివాస్
హైదరాబాద్ జిల్లా ప్రకాశ్‌నగర్, వారసిగూడ ప్రాంతాలకు చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలంగాణ రాజ్యాధికార పార్టీలో (టీఆర్‌పీ) చేరారు. హైదరాబాద్ వర్కింగ్ ప్రెసిడెంట్ బి. కిషోర్ కుమార్ గౌడ్, బేగంపేట్



డివిజన్ జనరల్ సెక్రటరీ నరసింహ ఆధ్వర్యంలో ఈ చేరికలు జరిగాయి. రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ చైర్మన్ బంధారపు నర్సయ్య గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా టీఆర్‌పీ అధినేత, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న కొత్తగా పార్టీలో చేరిన తేజ, వెంకటేష్, ముకేష్, ప్రణయ్, అక్రమ్, ఈశ్వర్, అర్జున్, వినయ్, వెంకటేష్ బోగ తదితరులకు పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ తెలంగాణలో సామాజిక న్యాయం, బీసీల రాజ్యాధికారం కోసం టీఆర్‌పీ నిరంతరం పోరాడుతోందని అన్నారు. పార్టీ సిద్ధాంతాలు, ప్రజా సమస్యలపై చేస్తున్న పోరాటాలకు ఆకర్షితులై అన్ని వర్గాల ప్రజలు టీఆర్‌పీ వైపు అడుగులు వేస్తున్నారని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా టీఆర్‌పీకి ప్రజల ఆదరణ రోజురోజుకూ పెరుగుతోందని, రానున్న రోజుల్లో మరిన్ని చేరికలు కొనసాగుతాయని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. కొత్తగా పార్టీలో చేరిన నాయకులు, కార్యకర్తలు తీన్మార్ మల్లన్న నాయకత్వంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని తెలిపారు.

# రక్తదాతలను అభినందించిన వడ్డేపల్లి రాజేశ్వరరావు

ఆగస్టు 23 ప్రజాదివాస్
రేడియేషన్ ఎఫెక్ట్స్ రీసెర్చ్ ఫౌండేషన్ మరియు రాజయోగ మెడిటేషన్ సెంటర్ ఆధ్వర్యంలో కూకట్‌పల్లి వివేకానంద నగర్‌లోని సుఖశాంతి భవన్ నందు ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని బ్రహ్మకుమారి సోదరీమణుల ఆహ్వానం మేరకు రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు సందర్శించారు.



ఈ సందర్భంగా రక్తదానం చేస్తున్న దాతలను స్వయంగా కలిసి వారి సేవాభావాన్ని అభినందించి, ప్రశంసించారు. రక్తదానం ద్వారా ఆపదలో ఉన్న ఎంతోమంది ప్రాణాలను కాపాడే అవకాశం ఉంటుందని, ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా రక్తదాన కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం శిబిర నిర్వాహకులను కూడా అభినందిస్తూ, సమాజ సేవలో భాగంగా ఇటువంటి కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయమని వడ్డేపల్లి రాజేశ్వరరావు అన్నారు. సేవ, ఆధ్యాత్మికతతో పాటు సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలను నిర్వహిస్తున్న బ్రహ్మకుమారి సంస్థ ప్రతినిధులను ఆయన ప్రత్యేకంగా ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మకుమారి ప్రతినిధులు, రేడియేషన్ ఎఫెక్ట్స్ రీసెర్చ్ ఫౌండేషన్ సభ్యులు, రాజయోగ మెడిటేషన్ సెంటర్ నిర్వాహకులు, రక్తదాతలు తదితరులు పాల్గొన్నారు.